పరుగు ప్రతిజ్ఞ

మంచి ఆరోగ్యం కోసం బండ్లగూడలో 5కె రన్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, అధ్యాపకులు

హైదరాబాద్ వార్త

ప్రైవేటు కాలేజీల 'ఫీ' జులుమ్

రెండేళ్లుగా కొవిడ్ లాక్‌డౌన్‌తో

ఆర్థికంగా చితికిన విద్యార్థుల కుటుంబాలు

ఫీజులపై కాలేజీ మేనేజ్‌మెంట్ల ఒత్తిడి

లాక్‌డౌన్‌లో అటు సొంత పిబ్బంబికి వేతనాల ఎగవేత

హైదరాబాద్ ఆగస్టు 20 ప్రభాతవార్త : శ్రీనివాస్‌రావు బిటెక్ (కంప్యూటర్ సైన్స్). ఇతను ఫైనల్ ఇయర్ చదువుతున్నప్పుడే క్యాంపస్ ఇంటర్వ్యూలో ప్రముఖ (గూగుల్ ఇండియా) సాఫ్ట్‌వేర్ కంపెనీలో ఉద్యోగం సంపాదించడారు. సంవత్సరానికి రూ. 30 లక్షల వరకు ప్యాకేజీ కావడంతో ఇక జీవితంలో స్థిరపడవచ్చని భావించాడు. కోర్సు పూర్తి అయింది. ఒరిజినల్ సర్టిఫికెట్లు సమర్పించేసి ఉద్యోగంలో చేరాలని కంపెనీ షెరతు పెట్టింది. అయితే ఒరిజినల్ సర్టిఫికెట్లు సదరు ఇంజనీరింగ్ కాలేజీలోనే ఉండిపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందలే దని,ఆ నిధులు వచ్చాకే సర్టిఫికెట్లు ఇస్తామని సదరు ఇంజనీరింగ్ కాలేజీ తేల్చి చెప్పింది. ఇది శ్రీనివాస్ రావు పరిస్థితి ఇలా ఉంటే ఇంకా ఒక్కొక్కరి బాధ ఒక్కొక్కలా ఉంది. మొత్తంగా కాలేజీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు ఫీజుల చెల్లింపుపై ప్రైవేటు కాలేజీల నుండి ఒత్తిళ్లు పెరుగుతూనే ఉన్నాయి. ఫీజు కడితే సరే సరి లేదంటే కళాశాల నుండి టిసి ఇచ్చి పంపిస్తామన్న బెది రింపులకు ఆయా ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు తెగేసి చెబు తున్నాయి. ఈ రకమైన హెచ్చరికలపై విద్యార్థులు.. వారి తల్లి దండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. అయితే కొందరు విద్యార్థులు ఒకింత తెగించి ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. తాజాగా హైదరాబాద్ అంబర్‌పేట్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో విద్యార్థి ఆత్మహత్యాయత్నం ఘటన పరిస్థితి తీవ్రతను చెప్పకనే చెబుతోంది.

ఫీజులపై కళాశాలల ఒత్తిళ్లు.. ఫీజుల బకాయిలపై కళాశాలలు మంచుపట్టుతో ఉన్నాయి. ఫీజులు కట్టాకే టిసి బోనాఫైడ్ లాంటివి ఇస్తామని లేక పోతే ఏమీ చేయలేమంటూ గట్టి పట్టుగా ఉంటున్నాయి. విద్యార్థులకు అటు ప్రభుత్వ పరంగానూ రావాల్సిన ఫీజుల బకాయిలు రావడమే లేదు. అలాగే స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటివి రాకపోవడంతో తల్లిదండ్రులు తమ సొంత డబ్బులతో కాలేజీ ఫీజులు కడుతున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఫీజుల బకాయిలను ప్రభుత్వం చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు కొన్ని కళాశాలల్లో ఫీజులు కట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తడిని తెస్తున్నాయి. కొన్ని కళాశాలలో ఏకంగా విద్యార్థులను క్లాసుల నుండి బయటకు పంపి డబ్బులు తీసుకురండంటూ తల్లిదండ్రులకు ఫోన్‌చేసి చెప్పాలని ఒత్తిడి చేస్తున్నాయి. ఇంటర్, డిగ్రీ కళాశాలల్లో అయితే కనీసం టిసి, బోనాఫైడ్ లాంటివి ఇవ్వక పోగా బిఈ, బిటెక్, బి ఫార్మసీ, ఎంటెక్, ఎంబీసీ, ఎంసిఏ పోస్టుగ్రాడ్యుయేషన్, డిగ్రీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంలో ప్రైవేటు కళాశాల యాజమాన్యాలు ఇబ్బందులు పెడుతున్నాయి, మొత్తం ఫీజులు విద్యార్థులు కట్టిన తర్వాతనే సర్టిఫికెట్లు ఇస్తామని తెగేసి చెబుతున్నాయి. కాగా ఫీజుల పేరుతో విద్యార్థులను అనుక్షణం వేధింపులకు గురిచేస్తున్న పరిస్థితి ప్రైవేటు కళాశాలలో ఉందని, ఇలాంటి వేధింపులకు విద్యార్థులు తీవ్ర మనస్థాపం చెంది ఆగ్రహావేశాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పలు విద్యార్థి సంఘాల నేతలు చెబుతున్నారు. విద్యార్థులతో ముక్కుపిండి వసూలు చేసుకుంటున్న ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు కనీసం వారి వద్ద పని చేస్తున్న టీచర్లు, లెక్చరర్లకు అయినా సకాలంలో వేతనాలు ఇస్తున్నారా? అంటే అదీ లేదన్న విమర్శలు వస్తున్నాయి. కరోనా..లాక్ డౌన్ సమయంలో కాలేజీలు బంద్ కావడంతో ఆయా లెక్చరర్లు తమ తమ స్వగ్రామాలకు వెళ్లి వ్యవసాయ పనులు చేసుకున్న వారు కొందరైతే.. కూరగాయలు అమ్ముకునో.. లేదా.. కమ్మరి, కుమ్మరి వడ్రంగి నాయీ బ్రహ్మణులు తమ స్వంత కుల పనులు చేసు కున్న వారు మరి కొందరు ఉన్నారు. వీరికి కనీసం ఆయా కళాశాలల యాజమాన్యాలు రెండేళ్ల పాటు వేతనాలు చెల్లించనే లేదు. దీంతో ఏం చేయాలో దిక్కుతోచని స్థితిని ఎదుర్కొన్నామని సదరు కాలేజీల లెక్చరర్లు చెప్పుకొచ్చారు.

ఇబ్బంది ప్రభుత్వ అరకొర నిధులతోనేనా..?!

ప్రభుత్వం అప్పుడప్పుడు అందజేస్తున్న అరకొర నిధులతోనే ఇబ్బందులు వస్తున్నాయని అటు ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు చెబుతున్నాయి. అటుపై చదువులు ఉద్యోగాల కోసం విద్యార్థులు వారి తల్లిదండ్రులకు తిప్పలు తప్పడం లేదు. ప్రభుత్వం అరకొరగా కాకుండా పూర్తి స్థాయిలో నిధులు విడుదల చేస్తే కాలేజీల యాజమాన్యాల నుండి తమకు ఈ తిప్పలు ఉండనే ఉండేది కాదంటున్నారు. అయితే ప్రభుత్వ పరంగా ఏళ్లుగా నిధులు పెండింగ్‌లోనే ఉంటున్నాయని ప్రైవేటు కాలేజీల యాజమాన్యాలు పలు గణాంకాలను వివరిస్తున్నాయి. 2019 -2020 నుంచి 2021-22 మధ్యన రూ.3,380 కోట్లు పెండింగ్ పెట్టిందని, ప్రస్తుత విద్యాసంవత్సరం ఆయా ఫీజులకు అదనమ ని కాలేజీల యాజమాన్యాలు చెప్పుకొస్తున్నాయి. ఫీజులపై తమ ను ఏం చేయామంటారో చెప్పాలంటున్నారు. కావాలంటే స్వయంగా ఫీజుల డబ్బులు కట్టి.. ప్రభుత్వం ఇచ్చాక తిరిగి తీసుకోవాలంటూ సమాధానాలు చెబుతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు చెబుతున్నారు. ఈ పరిస్థితుల్లో గత్యంతరం లేక అప్పుచేసి కాలేజీల్లో ఫీజులు కడుతున్నామని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు.

సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్కుకు మరో 40 కంపెనీలు

ఇప్పటికే 17 కంపెనీల పనులు పూర్తి

పరిశ్రమలశాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్

సమావేశంలో మాట్లాడుతున్న జయేష్ రంజన్

హైదరాబాద్ ఆగస్టు 20 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుల్తాన్‌పూర్ మెడికల్ డివైజ్ పార్కు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని. ఇప్పటికే 17 పరిశ్రమల కంపెనీల పనులు పూర్తి చేసుకుని తమ కార్యకలాపాలను ప్రారంభించాయని పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్ తెలిపారు. మరో 40 కంపెనీలు సుల్తాన్‌పూర్ పార్కులో చేరేందుకు వస్తున్నాయని, ఈ దిశగా ఇప్పటికే పరిశ్రమల శాఖ మంత్రి కెటిఆర్‌తో సంప్రదింపులు పూర్తి చేసుకుని ఒప్పందాలు కుదుర్చుకున్నాయని తెలిపారు. బల్క్ డ్రగ్ పనులు పూర్తి అయితే మెడిసిన్ ఉత్పత్తిలోనూ తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందంజలో ఉంటుందన్నారు. కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ప్రపంచమంతా మెడిసిన్ కోసం దిక్కులు చూడాల్సిన పరిస్థితి వచ్చిందని ఆ సమయంలో భారత్‌లో ముఖ్యంగా హైదరాబాద్ కేంద్రంగా పని చేస్తున్న కంపెనీలు చాలా చక్కగా పని చేసే పలు మందులను తయారు చేశాయని గుర్తు చేశారు. నేషనల్ అసోసియేషన్ ఆఫ్ బల్క్‌డ్రగ్ మేనిఫ్యాక్షరర్స్ అసోసియేషన్ (బిడిఎంఏ) ఇండియా ఈ దిశగా ఔషధ ఉత్పత్తులకు ప్రాధాన్యతను ఇస్తోందన్నారు. బిడిఎంఏ ఈ దిశగా డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, తెలంగాణ ప్రభుత్వ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం నాడు హైదరాబాద్ బాలానగర్‌లోని ఎన్ఐపిఈఆర్ కార్యాలయంలో స్ట్రేంతేనింగ్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఇండస్ట్రీస్ స్కీమ్ ఆఫ్ డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అండ్ రీసెంట్ అడ్వాన్‌సెస్ ఇన్ గుడ్ మేనిఫ్యాక్చరింగ్ ప్రాక్టిసెస్ న2022 అనే థీమ్‌తో ఒక జాతీయ సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై జయేష్ రంజన్ మాట్లాడుతూ నేషనల్ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్, మరియు రీసెర్చ్ హైదరాబాద్ లు చిన్న చిన్న కంపెనీలను ప్రొత్సహిస్తూ ఎంఎస్ఎంఈ ను ఆయా కంపెనీలకు తెలియజేస్తున్నాయన్నారు. ఇప్పటికే హైదరాబాద్ ఫార్మాసిటీ వైపునకు ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఔషధ కంపెనీలు దృష్టి సారించాయని, చిన్న కంపెనీలకు కూడా ఆ దిశగా ఎదగాలన్నది తెలంగాణ ప్రభుత్వం భావనగా ఉందన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సయ్యద్ రిజ్వీ వైద్యశాఖ కార్యదర్శి , బిడిఎంఏఐ ప్రసిడెంట్ డాక్టర్ ఆర్‌కే అగర్వాల్, డాక్టర్ యువరాజ్ ఐఎఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్స్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, డిప్యూటి డ్రగ్ కంట్రోలర్ డాక్టర్ ఏ రామకృష్ణన్, డైరెక్టర్ ఆఫ్ ఎన్ఐపిఈఆర్ తదితరులు పాల్గొన్నారు.

చార్మినార్ వద్ద రాజీవ్‌గాంధీ జయంతి

చార్మినార్ వద్ద జరిగిన మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

చార్మినార్, ఆగష్టు 20 ప్రభాతవార్త : రాజీవ్‌గాంధీ సద్భావనాయాత్ర స్మారక సమితి ఆధ్వర్యంలో శనివారం వారం మాజీ ప్రధాన మంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ 78వ జయంతి కార్యక్ర మం ఘనంగా జరిగింది.రాజీవ్‌గాంధీ సద్భావనా యాత్ర స్మారక సమితి అధ్యక్షులు,టిపిసిసి సీనియర్ వైస్ ప్రెశిడెంట్ జి.నిరంజన్‌తో పాటు పాతబస్తీకి చెందిన పలువురు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు స్వర్గీయ రాజీవ్‌గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిపిసిసి సీనియర్ వైస్ ప్రెశిడెంట్ జి.నిరంజన్ మాట్లాడుతూ మండల్ కమిషన్ నివేధిక తర్వాత దేశంలో నెలకొన్న ఉద్రిక్త నేపథ్యంలో ప్రజల మధ్య సద్భావనను పెంపొందించటానికి దేశ వ్యాప్తంగా రాజీవ్ గాంధీ చేపట్టిన సద్భావనా యాత్ర చిరస్మరణీయమన్నారు. రాజీవ్‌గాంధీ కమ్యూనికేషన్ రంగంలో విప్లవాత్మక మైన మార్పులు తీసుకు వచ్చారని, స్వర్గీయ రాజీవ్‌గాంధీ హయాంలోనే దేశం అన్ని రంగాలలోను ఎంతగానో పురోగతిని సాధించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలతో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జి.కన్నయ్యలాల్, పి.రాజేష్ కుమార్ (రాహుల్), వెంకటేష్ ముదిరాజ్, ఓం ప్రకాష్ శర్మ, అబేద్ అలీ, అశోక్ రెడ్డి, మూసాఖాశిం, జి.దినేష్, కృష్ణ కుమార్, ఇక్బాల్, మీర్జా అస్గర్, టి.చందూ, దిలావర్, బాగెందర్ సింగ్,ముజీబ్‌లు పాల్గొన్నారు.

అశ్లీల ఫోన్ కాల్స్‌తో బెదిరించి డబ్బులు డిమాండ్

ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త : రామంతాపూర్‌కు చెందిన బిజెపి జిల్లా కార్యదర్శి రేవు నరసింహాను శనివారం సైబర్ నేరగాళ్లు బెదిరింపులకు పాల్పడ్డారు. గుర్తు తెలియని మహిళతో అశ్లీల ఫోన్ కాల్ చేయించి డబ్బులు డిమాండ్ చేస్తున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. రామంతాపూర్‌కు చెందిన బిజెపి మేడ్చల్ జిల్లా కార్యదర్శి రేవు నరసింహాను శనివారం ఉదయం గుర్తు తెలియని మహిళ అశ్లీలంగా వీడియో కాల్ చేసి రికార్డు చేసినట్లు తెలిపారు. అశ్లీలంగా ఉన్న వీడియోలు తీసి డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసి వేధిస్తు న్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. డబ్బులు ఇవ్వకపోతే సోషల్ మీడియాలో వీడియోలు పెడుతామని బెదిరించినట్లు ఆయన పేర్కొన్నారు. దీనిపై ఉప్పల్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేస్తున్నారని, సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు. గుర్తు తెలియని వ్యక్తులు వీడియో కాల్స్ చేస్తే తీయవద్దని సూచించారు. దీనిపై పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

♦♦♦

దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు పరిశోధనలు చేయాలి

తార్నాక, ఆగస్టు 20 ప్రభాతవార్త: ఒయు జంతు శ్రాస్త విభాగం, రాస్ ఇనిస్టిట్యూట్ ఆధ్వర్యంలో ప్రపంచ దోమల వ్యాప్తి నియంత్రణ దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి భారత ప్రభుత్వ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ సీనియర్ రీజినల్ డైరెక్టర్ డా. అనురాధ పాల్గొని మాట్లాడుతూ దోమల బెడదను ఎదుర్కోవడానికి ప్రభుత్వం, విధాన నిర్ణేతలు, విద్యావేత్తలు కలిసి పనిచేసి దోమల వ్యాప్తిని నియంత్రించేందుకు పరిశోధనలు చేయాలని పేర్కొన్నారు. మలేరియా వ్యాప్తిలో ఫ్లాస్మోడియం, దోమల మధ్య సంబంధాన్ని కనుగొన్న 125వ వార్షికోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషం అన్నారు. 1897లో బ్రిటీష్ మెడికల్ సర్జన్ సర్ రోనాల్డ్ రాస్ చేసిన సేవలను కొనియాడారు. 1902లో సర్ రోనాల్డ్ రాస్‌కు మెడిసిన్, ఫిజియాలజీలో నోబల్ బహుమతి రావడానికి సికింద్రాబాద్ వేదిక అయ్యిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొ. రెడ్యానాయక్, డా.అమర్ సింగ్, జీహెచ్ఎంసీ చీఫ్ ఎంటమాలజీ డా. రామ్‌బాబు, ప్రొ. వీరయ్య, ప్రొ.ఎం.మాధవి, డీన్ డెవలప్ మెంట్ అండ్ యూజీసీ అఫైర్స్ ప్రొ. మల్లేశం, ప్రొ.ఎస్. జితెందర్,ప్రొ. ఎస్. జితేందర్‌కుమార్ నాయక్, ఎం.మాధవితో పాటు పలువురు పాల్గొన్నారు.

సెల్ఫీ మోడల్స్

మాదాపూర్‌లో జరిగిన ఫ్యాషన్ షోలో పాల్గొన్న మోడల్స్

దివ్యాంగులకు ట్రైసైకిళ్ల పంపిణీ

దివ్యాంగులకు ట్రైసైకిళ్ళను పంపిణీ చేస్తున్న ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

చిక్కడపల్లి, ఆగస్టు 20 ప్రభాతవార్త: దేశంలో ఎక్కడా లేని విధంగా వికలాంగులకు ఫించన్ ఇస్తూ వారిని ఆదుకుంటున్న రాష్ట్రం ఒక్క తెలంగాణ ఒక్కటేనని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆర్టిసిక్రాస్‌రోడ్స్‌లో శనివారం ఎన్‌పిఆర్‌డి ఇండియా వ్యవస్థాపకులు తుడుం రాజేందర్, తుడుం లక్ష్మి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రైసైకిళ్ళ పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో పాటు మాజీ కార్పొరేటర్ ముఠాపద్మానరేశ్, యువనేత ముఠాజైసింహాలు పాల్గొన్నారు. వికలాంగులకు ప్రతి నెల. రూ.3,116 అందిస్తూ వారిని అదుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు రాజేందర్, టిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు రాకేశ్‌కుమార్, నేతలు ఎర్రం శ్రీనివాస్‌గుప్త, గుండు జగదీశ్, రవిశంకర్‌గుప్త, ముఠానరేశ్, ముచ్చకుర్తి ప్రభాకర్, ఎన్‌పిఆర్‌డి రాష్ట్ర అధ్యక్షుడు డి.మల్లికార్జున్, జాతీయ ఉపాధ్యక్షుడు గజ్జి పైడికుమార్, హైదరాబాద్ అధ్యక్షురాలు అస్మా ఖాతూన్ తదితరులు పాల్గొన్నారు.

కెసిఆర్‌కు స్వాగతం పలికిన మంత్రులు, ఎమ్మెల్యేలు

ఉప్పల్, ఆగస్టు 20 ప్రభాతవార్త : మునుగోడు సభకు వెళుతున్న సిఎం కెసిఆర్‌కు ఉప్పల్‌లో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు ఉప్పల్‌లో ఘన స్వాగతం పలికారు. ఉప్పల్ భగాయత్‌లో ఏర్పాటు చేసిన స్వాగతం వేదిక నుంచి మంత్రి మల్లారెడ్డి, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు, ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, అరికెపూడి గాంధీ, కెపి వివేకానంద, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, పలువురు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు. స్వాగతం వేదిక వద్ద డప్పు వాయిద్యాలతో నేతలు హంగామా చేశారు. నడిరోడ్లపై నృత్యాలతో అదరగొట్టారు. మంత్రి డాన్స్ వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. సిఎం పర్యటన సందర్భంగా ఉప్పల్ చౌరస్తాలో రెండు గంటల పాటు ట్రాఫిక్ రద్దీ ఏర్పడింది. హబ్సిగూడ, రామంతాపూర్, ఉప్పల్, నాగోల్ రహదారిలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి ఎక్కడి వాహనాలు అక్కడే నిలిపివేశారు.

నెక్లెస్‌రోడ్‌లో ఆకట్టుకుంటున్న హార్టీకల్చర్ మేళా

హైదరాబాద్, ఆగస్టు 20,ప్రభాతవార్త: నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన ఆలిండియా హార్టికల్చర్, అగ్రికల్చర్‌షో ప్రకృతి ప్రియులను ఆకట్టుకుంటుంది. ఈమెగా నర్సరీ మేళాలో లేటెస్ట్ ట్రెండింగ్‌లో ఉన్న వర్టికల్ గార్డెనింగ్, హైడ్రోఫోనిక్ సిస్టమ్, టెర్రస్ గార్డెనింగ్, కిచెన్ గార్డెనింగ్ వంటి లేటెస్ట్ టెక్నాలజీ టెక్నాలజీ ఈషోలో ప్రత్యేంగా ప్రదర్శిస్తున్నారు. దేశవ్యాప్తంగా డార్జిలింగ్ కోల్‌కతా, ఢిల్లీ, హర్యాణా, ముంబాయి, బెంగళూరు, పూణే, షిరిడీ, కడియం, చెన్నై, తెలంగాణ, ఆంధ్ర తదితర ప్రాంతాల నర్సరీల నుంచి వచ్చిన మొక్కలు ఉత్పత్తులను 140 స్టాల్‌ను ప్రత్యేకంగా ప్రదర్శిస్తున్నారు. బోన్సాయ్ వృక్షాలు, పూలు, పండ్ల మొక్కలు అబ్బురపరుస్తున్నాయి.

రూఫ్ గార్డెన్‌లో శిక్షణ కల్పిస్తున్నాం : హార్టికల్చర్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి

కాంక్రీట్ జంగిల్, బీజీలేఫ్‌లో ఉండే నగర వాసులకు గార్డెనింగ్ హ్యాబీగా చేసుకుంటే మానసిక ఒత్తిడి తగ్గించి ఆరోగ్యాన్ని, ఆనందాన్ని ఉల్లాసాన్ని కలిగిస్తాయని స్టేట్ హార్టికల్చర్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. శనివారం నర్సరీమేళా టెర్రస్ గార్డెన్‌పై హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ ఇచ్చే శిక్షణను తీసుకుని సొంతంగా కూరగాయాలు, ఆకుకూరలు పండ్లు పండించుకుని ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. డిపార్ట్‌మెంట్ ఇచ్చిన శిక్షణను వినియోగిం చుకుని హైదరాబాద్ నగరంలో ఇప్పటికే 30వేల మంది టెర్రస్‌గార్డెన్ నిర్వహిస్తూ దేశంలోనే నెంబర్1గా నిలుస్తున్నారని తెలిపారు. ప్రకృతితో కలిసి జీవిస్తూ, రసాయన ఎరువులు, పురుగు మందులు వాడకుండా ఆకుకూరలు, కాయగూరలు, పండిద్దాం.. ఆరోగ్యాన్ని పెంచుకుందాం అన్నారు. పర్యావరణాన్ని విస్మరిస్తే ప్రస్తుతం వాటర్ బాటిల్స్ కొంటున్నట్లు భవిష్యత్‌లో ఆక్సిజన్ బాటిల్స్ కొనుక్కోవాల్సిన దుస్థితి వస్తుందన్నారు.

ఈనెల 22వరకు అందుబాటులో ఉంటుంది : మేళా ఇంచార్జ్

నర్సరీ మేళా ఇంచార్జీ అహ్మద్ మాట్లాడుతూ ఈషోలో మెడిసినల్ ప్లాంట్స్, క్రిసెంట్‌మన్, జర్బెరీ, తులిప్, ఎగ్జొటిక్ పూలు, పండ్లు, మొక్కలు, అగ్రికల్చర్, హార్టికల్చర్‌కు అవసరమైన ఈక్విప్‌మెంట్ అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఫ్రూట్, ఫ్లవర్ ప్లాంట్స్, బల్బ్స్ ప్రదర్శించారు. షోఆగస్టు 22వరకు ఉదయం 9గంటల నుంచి రాత్రి 9గంటల వరకు నగర ప్రజలకు అందుబాటులో ఉంటుందని తెలిపారు.

మూఢ నమ్మకాల నిరోధక చట్టం రూపొందించాలి

సమావేశంలో మాట్లాడుతున్న జనవిజ్ఞాన వేదిక కమిటీ

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్ర సమగ్రాభివృద్ధికి వైజ్ఞానిక తెలంగాణ నిర్మాణాన్ని సాధించాలని, దాని కొరకు తక్షనమే మూఢనమ్మకాల నిరోధక చట్టాన్ని రూపొందించాలని జనవిజ్ఞాన వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ తీర్మానించింది. జాతీయ శాస్త్రయ దృక్పథ దినోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జెవివి తెలంగాణ అధ్యక్షులు డాక్టర్ కోయ వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. దీనికి మేధావులు, రచయితలు, ప్రజాసంఘాల ప్రతినిధులు, రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈసందర్భంగా డా.కోయ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మూఢనమ్మకాల నిరోధం కోసం జీవిత పర్యాంతం కృషి చేసి మతచాందసుల దాడిలో హత్య గురైన డాక్టర్ నరేంద్ర దబోల్కర్ సంస్మరనార్థం గత ఐదు సంవత్సరాలుగా ఆగస్టు 20న జాతీయ శాస్త్రీయ దృక్పథ దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. ఈసమావేశంలో శాస్త్రవేత్త డాక్టర్ రాధ, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ సంపత్, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ పార్థసారథి,రఘునందన్ కుమార్, మల్లారెడ్డి, ఇందిరాశోభన్, సామలవేణు పాల్గొన్నారు.

కార్గో పార్శిల్ సేవల పేరు మార్పు

టిఎస్ ఆర్టీసీ లాజిస్టిక్‌గా వినియోగదారుల ముందుకు, మెరుగైన సేవలందించడమే ధ్యేయంగా పని తీరు

ఆర్టీసీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

హైదరాబాద్ ఆగస్టు 20 ప్రభాతవార్త : కార్గో పార్శిల్ సేవల ద్వారా వినియోగదారులకు మరింత చేరువయ్యేందుకు టిఎస్ ఆర్‌టిసి సమాయత్తం అయింది. వేగంగా , భద్రంగా చేరువగా అనే లక్ష్యంతో 2020 జూన్ 19న ప్రారంభమైన ఈ సేవలు అనతి కాలంలోనే ఆదరణను చూరగొన్నాయి. 177 బస్ స్టేషన్లతో పాటు అధీకృత ఏజెంట్ల ద్వారా కొనసాగిస్తున్న పార్శిల్ సేవలు బుకింగ్, డెలివరీ పాయింట్ల నుంచే కాకుండా కొన్ని ముఖ్య ప్రాంతాల్లో నేరుగా వినియోగదారుల ఇంటి వద్దకే ఈ సేవలను అందిస్తోంది. మొదటి చివరి మైల్ కనెక్టివిటీని భాగస్వాముల సహకారంతో హోం డెలివరీ సేవల్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. 11 రీజియన్లు 97 బస్ డిపోలతో విస్తృత నెట్ వర్క్ కలిగి ఉన్న టిఎస్ ఆర్‌టిసి కార్గో పార్శిల్ సేవలను రీ బ్రాండ్ చేసింది. ఇక టిఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్‌గా సేవలను అందించనుంది. కరోనా లాక్‌డౌన్ సమయంలో పార్టిళ్లను తమ బంధువులకు గానీ, వినియోగదారులకు గాని పంపడానికి ఇబ్బంది పడుతున్న సమయంలో టిఎస్ ఆర్‌టిసి ముందుకు వచ్చి కార్గో పార్శిల్ సేవల ద్వారా వినియోగదారులకు మరింత దగ్గయ్యింది. పార్శిల్ బుక్ చేయగానే కేవలం 24 గంటలలోపునే వినిమోగదారులకు చేరవేసే దిశగా ఆర్‌టిసి వేగవంతంగా కార్యకలాపాలను చేపట్టింది. హైదరాబాద్ లాంటి ప్రాంతాలలో అదే రోజు సాయంత్రానికే చేరవేసేందుకు చర్యలు తీసుకోవడంతో అనతి కాలంలోనే వినియోగ దారులకు కార్గో సేవలతో ఆర్‌టిసి దగ్గరయ్యింది.

మెరుగైన సేవల్ని అందించడమే లక్ష్యం : ఆర్‌టిసి ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

కార్గో సేవల పేరు మార్పు విషయంపై ఆర్‌టిసి సంస్థ ఛైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, వైఎస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ ఐఎఎస్‌లు శనివారం నాడొక ప్రకటన ద్వారా స్పందిస్తూ ప్రయాణికులకు మరింత మెరుగైన సేవల్ని అందించడమే లక్ష్యంగా టిఎస్ ఆర్‌టిసి లాజిస్టిక్ టీమ్ పనిచేస్తారని తెలిపారు. ప్రజా రవాణా సేవల్లో భాగంగా నడుపు తున్న బస్సుల ద్వారా పార్శిల్ పాయింట్ నుండి పాయింట్ వరకు చేరవేయడం జరుగుతోందన్నారు. హైదరా బాద్, సికింద్రాబాద్ జంట నగరాలతో పాటు కొన్ని రీజియన్లలో మాత్రమే హోం డెలివరి సేవలు కొనసా గుతునాయని తెలిపారు. అయితే వినియోగదారులకు మరింత సౌకర్యవంతం కోసం హోం పికప్‌తో పాటు అన్ని జిల్లాలోనూ హోం డెలివరీ సేవల్ని త్వరలో అందుబాటులోకి తీసుకురావడమే తమ ప్రయత్నం అన్నారు.

మంచి మార్గంలో నడిపించడమే సాహిత్య లక్ష్యం

సైఫాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : విలువలతో కూడిన సాహిత్య సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను మంచి మార్గంలో నడిపించడం సంస్థల లక్ష్యమని ప్రముఖ విద్యా వేత్త, సాహితీ జిగీష వ్యవస్థాపకురాలు డా.పులిగడ్డ విజయలక్ష్మి చెప్పారు. శనివారం నారాయణగూడలో శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో నూతన సాహిత్య సాంస్కృతిక సంస్థ 'సాహితీ జిగీష్' లోగోను ఆవిష్కరించిన సందర్భంగా ఆమె ప్రసంగించారు. సాహిత్య సాంస్కృతిక సంస్థలు విశేషమైన సేవలు అందిస్తున్నాయని, ఆ సేవలను విస్తృతం చేసి సమాజానికి తమ వంతు తోడ్పాటు అందించాలని ఆమె సూచించారు. సాహిత్య సాంస్కృతిక సంస్థలను ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు ప్రోత్సహించాలని చెప్పారు. ఈ సందర్భంగా ఆమె శ్రీమానస ఆర్ట్ థియేటర్స్ నిర్వహించిన 'కవిత్రయ భారత కవితా సౌరభం' వ్యాస రచన పోటీల విజేతలకు నగదు బహుమతులు అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రథమ బహుమతి మూడు వేల రూపాయలు కడియాల ప్రభాకర్‌రావు రాధశ్రీకు, ద్వితీయ, తృతీయ బహుమతులు డా.నోరి రాజేశ్వర్‌రావు, పి.రమణమ్మలకు అందజేశారు. బాలగంగాధరయ్య, బండి ఉషా, సంతోష్‌కుమార్‌లకు ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు బండారుపల్లి రామచంద్రరావు, ఉపాధక్షులు రఘుశ్రీ, కార్యదర్శి లలితవాణిలు, సంస్థ లక్ష్యాలను సిద్ధాంతాలను వివరించారు. సాహితీ ప్రముఖులు డా.చేపూరి అనంతపద్మనాభరావు తదితరులు మాట్లాడారు.

లోగో ఆవిష్కరిస్తున్న పులిగడ్డ విజయలక్ష్మి

ఘనంగా గోకులాష్టమి వేడుకలు

పేట్‌బషీరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : సూరారం డివిజన్ పరిధి మార్కండేయనగర్‌లోని సాధన హైస్కూల్లో గోకులాష్టమిని శనివారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వైవిధ్యమైన వేషధారణతో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ మాట్లాడారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు,నాటకాలు చూపరులను ఆకరించాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మెహిదీపట్నం : కార్వాన్ గిరకపల్లిలోని శ్రీ రాధాకృష్ణ దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకొని స్వామివారికి ప్రత్యేక పూజలు, హారతి నిర్వహించారు. అనంత రం దేవాలయం వద్ద అన్నదానం నిర్వహించి స్వామి వారిని బస్తీలు, కాలనీలలోని పురవీధుల గుండా వైభవంగా ఊరేగించారు. ఊరేగింపులో స్థానిక భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రాధాకృష్ణ దేవాలయంలో అన్నదానం దృశ్యం

వివేకానందనగర్‌కాలనీ : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానందనగర్‌లో గల పలు ప్రాంతాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలు ప్రాంతాలలోని చిన్నారులను చిన్ని కృష్ణుని వేషధారణతో అలరించారు. అలాగే పలువురు చిన్నారులను గోపిక శ్రీకృష్ణ మాదిరిగా అలంకరించి తల్లిదండ్రులు సంబరాలు చేసుకున్నారు. డివిజన్ పరిధిలోని కమల ప్రసన్ననగర్‌లో గల ఇస్కాన్ ఆలయంలో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు జరిగాయి. ఈ సంద ర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాదాన్ని అందజేశారు.

కృష్ణుడి వేషధారణలో చిన్నారి

జియాగూడ : జియాగూడలోని విద్యాశ్రీ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో సుమారు రెండువందల మంది చిన్నారులు శ్రీకృష్ణున్ని వేషదారణతో ఎంతో ఆకట్టుకున్నారు. ముందుగా భగవాన్ శ్రీకృష్ణున్ని చిత్రపటానికి పూలమాలలు వేసి పాఠశాల డైరెక్టర్ శ్యామ్‌వేరా, కరస్పాండెంట్, సునీతాశ్యామ్ వేరాలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం శ్రీకృష్ణున్ని ఉట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉట్టి పోటీలల్లో పాల్గొన్ని గెలుపుపొందిన విద్యార్థులకు బహుతులను అందచేశారు.

చిన్నారులతో శ్యామ్‌వేరాదంపతులు

చిక్కడపల్లి : పండుగలు సనాతన ధర్మానికి ప్రతీకలుగా నిలుస్తాయని ప్రముఖ సినీనటి జీవితా రాజశేఖర్ అన్నారు. బాగ్‌లింగంపల్లి మూన్‌కేఫ్ చౌరస్తాలో నిర్వాహకుడు గడ్డం సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణాష్టమి వేడుకలకు సినీనటి జీవితా రాజశేఖర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఇదే కార్యక్రమంలో ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్‌యాదవ్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉట్లుకొట్టు కార్యక్రమం సందడిగా సాగింది. కార్యక్రమంలో నిర్వాహకులు జైపాల్ రెడ్డి, రవికాంత్, మాటూరి కేశవ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న మాజీ ఎంపి అంజన్‌కుమార్ యాదవ్

తెలంగాణ యాదవసేన ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు : తెలంగాణ యాదవసేన ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకులు మెరుగు శ్రీనివాస్‌యాదవ్ ఆధ్వర్యంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జవహర్ నగర్ కమ్యునిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, మాజీ ఎంపి ఎం.అంజన్‌కుమార్ యాదవ్, తెలంగాణ పర్యాటన అభివృద్ధి సంస్థ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త, టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, బిజెపి నేత నవీన్‌గౌడ్, మాజీ కార్పొరేటర్‌లు వి.శ్రీనివాస్‌రెడ్డి, ముఠాపద్మానరేశ్, జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ అధికారి శ్రీనివాస్ యాదవ్, నగర కాంగ్రెస్ నేత గుర్రం శంకర్, టిఆర్ఎస్‌నేత ఎంఎన్.శ్రీనివాసరావు, కట్టెల శ్రీనివాస్ యాదవ్, ఎం.రాకేశ్‌కుమార్, ఎర్రం శ్రీనివాస్‌గుప్త, మన్నె గోవర్ధన్‌రెడ్డి, బిజెపి నేతలు ప్రఫుల్ పద్మజ రాంరెడ్డి, మహమూద్, తెలంగాణ యాదవసేన నేతలు బోయిని కిషన్‌యాదవ్, పెండెం శ్రీనివాస్ , నీలం శ్రీనివాస్, జి.మల్లేష్, గుండెల్లి రవీందర్ యాదవ్, మల్లేష్‌యాదవ్, సాయికిరణ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వేడుకల్లో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ చైర్ పర్సన్ రేఖ యాదగిరి

కార్యక్రమంలో పాల్గొన్న జీవితరాజశేఖర్

నార్సింగి : నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు వైభవంగా జరిగాయి. మంచిరేవుల గ్రామంలో ఉన్న మహిమాన్విత వేణుగోపాల స్వామి ఆలయంలో ఉట్టి కొట్టడం, వేద పండితుల మంత్రోచ్చరణలు, మంగళ వాయిద్యాల మధ్య అభిషేకాలు నిర్వహించారు. ఈ వేడుకల్లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ ముదిరాజ్, క్యాతం అశోక్ యాదవ్, పి.కృష్ణారెడ్డి, ఆంజనేయులు, నవీన్, యాలాల నరేష్, లంకల పాపిరెడ్డి, దొబ్బ లక్ష్మణ్, మణికొండ మున్సిపల్ చైర్మన్ నరేందర్ ముదిరాజ్, మున్సిపల్ చైర్ పర్సన్ దారుగుపల్లి రేఖ యాదగిరి, టీఆర్ఎస్ నాయకుడు గొల్ల నాగేష్ యాదవ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చిక్కడపల్లి : వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో శనివారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఆలయం సంప్రదాయం ప్రకారం అత్యంత వైభవోపేతంగా శనివారం రాత్రి జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, ఈవో మాచర్ల ఏవనాథం, ధఱ్ఱకర్తలు మురికి గణేష్, రమణ, డాక్టర్ టి.రామకృష్ణ, బాసాని పద్మ తదితరులు పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా అభిషేకం నిర్వహించిన అనంతరం ఊంజల్ సేవ, ఉట్టికొట్టు ఉత్సవ కార్యక్రమం జరిగింది. దేవాలయం అర్చకులు బుగ్గలక్ష్మీపతిశర్మ, కందాళ వెంకటాద్రి తదితరులు వివేష పూజలు నిర్వహించారు.

శ్రీవారి ఆలయంలో : చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆలయం వ్యవస్థాపక వంశీయులు కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో శనివారం రాత్రి శ్రీకృష్ణాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణజననం, శ్రీ భాగవత పురాణ కాలక్షేపం, తిరుమంజనసేవ, ప్రబంధ సేవాకాలం, ఆరగింపు, భక్తులకు తీర్థప్రసాద వితరణ కార్యక్రమం జరిగింది. కాగా 21, 22, 23, 24 తేదీల్లో ప్రబంధ సేవాకాలము ఉంటుందని వివరించారు.

రాజీవ్ గాంధీ సేవలు మరువలేనివి : సర్వే

కంటోన్మెంట్ : దేశానికి మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ చేసిన సేవలు మరువలేనివని మాజీ కేంద్ర మంత్రి సర్వే సత్యనారాయణ పేర్కొన్నారు. కంటోన్మెంట్ మూడవ వార్డు అన్నానగర్ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజీవ్ గాంధీ జయంతి వేడుకలకు సర్వే పాల్గొని రాజీవ్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళలర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, హరికృష్ణ, బలవంత్‌రెడ్డి, గుడ్డు, అశ్రఫ్, ఆంథోని, సాయితేజతో పాటు పలువురు పాల్గొన్నారు.

నివాకులర్పిస్తున్న మాజీ కేంమంత్రి సర్వేసత్యనారాయణ

మంచినీటి సమస్య పరిష్కరించాలి

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : హిమాయత్‌నగర్ డివిజన్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను వెంటనే పరిష్కరిచాలని జిహెచ్ఎంసి కార్పోరేటర్ జి. మహాలక్ష్మీరామన్‌గౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం ఆమె నారాయణగూడలోని జలమండలి కార్యాలయంలో జనరల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డిని కలిసి మంచినీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లోని పలు బస్తీల ప్రజలను మంచినీటి సమస్యను పరిష్కరించాలని, వాటర్ ప్రషర్ పెంచాలని, అవసరమైతే కొత్త, కొత్త పైప్‌లైన్‌లు వేయాలని సూచించారు. ఎండకాలంలో సైతం మంచినీటి సమస్యను ప్రజలు ఎదుర్కొనలేదని, ప్రస్తుతం వర్షాలు బాగా కురుస్తున్న ఈ వర్షాకాలంలో మంచినీటి సమస్యకు గురికావడం వింతగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామన్‌గౌడ్, పి.ప్రసాద్, నర్సింగ్‌ముదిరాజ్, ఎ.నవీన్, నర్సింగ్‌గౌడ్, జైస్వాల్, జాకీ, మహేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

జిఎంతో మాట్లాడుతున్న జి.మహాలక్ష్మీరామన్

సోహన్ మండల్‌కు గ్లోబుల్ యూత్ అవార్డు ప్రదానం

చార్మినార్, ఆగస్టు 20, ప్రభాతవార్త : అంతర్జాతీయ యువజన దినోత్సవం ముగింపు ఉత్సవాలు సందర్భంగా తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఘాన్సీబజార్‌కు చెందిన కరాటే క్రీడాకారుడు సోహన్ మండల్‌కు ఎపి ట్రిబ్యునల్ మాజీ చైర్మన్ జస్టీస్ వామనరావు గ్లోబుల్ యూత్ అవార్డును ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దేవి ఉపాసకులు దైవజ్ఞ శర్మ, సిటిజన్స్ కౌన్సిల్ సంస్థ అధ్యక్షులు డాక్టర్.రాజ్‌నారాయణ్ ముదిరాజ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

అవార్డును ప్రదానం చేస్తున్న దృశ్యం

ఘనంగా నాచారం శ్రీశ్రీ పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

తార్నాక, ఆగస్టు 20, ప్రభాతవార్త : నాచారం చౌరస్తా సమీపంలో ఉన్నశ్రీశ్రీ పోచమ్మ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం వైభవంగా జరిగిం ది. ఆలయ ప్రాంగణం వేద పండితుల మంత్రోచ్చరణలతో ఆల య పరిసరాలు భక్తి పారవస్యంతో నిండిపో యింది. ఈ సందర్భం గా ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ విగ్రహప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, హబ్సిగూడ మాజీ కార్పోరేటర్ బేతి స్వప్నరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, పోగుల వెంకటరమణారెడ్డి, వేదాంతం నరసింహమూర్తి, పెద్ద పంతులుతో పాటు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

దేశానికి సాంకెతిక విప్లవం తీసుకువచ్చిన ఘనత రాజవ్‌గాంధీకే దక్కుతుంది

చిక్కడపల్లి : దేశానికి సాంకేతికతను తెచ్చిన ఘనత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్‌గాంధీకే దక్కుతుందని యువజన కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఎం.అనీల్‌కుమార్ యాదవ్ అన్నారు. బాగ్‌లింగంపల్లి శ్రీరామ్‌నగర్‌లో బస్తీలో రాజీవ్‌గాంధీ జయంతి జరిగింది. మాజీ కార్పొరేటర్లు వాజీద్ హుస్సేన్, కల్పనాయాదవ్, పాశం అనీల్ యాదవ్ పాల్గొన్నారు.

ఛలో మునుగోడు జయప్రదం చేయండి

జీడిమెట్ల, ఆగష్టు20, ప్రభాతవార్త : సుభాష్‌నగర్ డివిజన్ పరిధిలో ఛలో మునుగోడు ప్రజా దీవేనర్యాలీని శనివారం కార్పొరేటర్ హేమలతా సురేష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఛలో మునుగోడు కోసం టీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు. అనంతరం కార్యకర్తలతో కలిసి ర్యాలీగా తరలి వెళ్ళారు. ఈ ర్యాలీలో మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న టీఆర్ఎస్ నాయకులు

టీఆర్ఎస్ విజయం ఖాయం

కంటోన్మెంట్, ఆగస్టు 20, ప్రభాతవార్త : మునుగోడు ఉప్ప ఎన్నికలలో టీఆర్ఎస్ విజయం సాధిస్తుందని కంటోన్మెంట్ ఎమ్మెల్యే జి. సాయన్న తెలిపారు. కార్ఖానాలోని క్యాంపు కార్యాలయం వద్ద నుంచి మునుగోడు సభకు ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విదంగా సంక్షేమ పథకాలు తెలంగాణలో అమలవుతున్నా యన్నారు. ఈ కార్యాక్రమంలో కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర్‌రెడ్డి, టీఎన్ శ్రీనివాస్, పాండు యాదవ్, ప్రభాకర్, నివేదిత, నాగినేని సరిత, సదానంద్ గౌడ్, తేజ్‌పాల్, సృజన్ ముదిరాజ్, నాయారణ, సంతోష్, ఉమాశంకర్, జోడీ బ్రదర్స్, రాము, రాజయ్య, శేఖర్ ముదిరాజ్, రేపాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ర్యాలీగా ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సాయన్న

సెప్టెంబర్ 4న కవలల కోసం ప్రత్యేక కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : 50సంవత్సరాల ఘనమైన చరిత్రను కలిగి ఉండి స్వర్ణోత్సవ సంవత్సరంలోకి అడు తు న్న నేపథయంలో జేసిఐ సికింద్రాబాద్ అనే స్వ చ్ఛంద సంస్థ జంట నగ రాలలోని కవలల కొరకు సెప్టెం బర్ 4 ఆదివారం నాడు సికింద్రాబాద్ లోని క్లాస్‌గార్డెన్స్‌లో "జుడ్వా"పేరుతో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించన్నుట్లు " జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ (జెసి ఐ)"సికింద్రాబాద్ ప్రెసిడెంట్ భవేష్‌కుమార్ చకిలం, సెక్రటరీ సందీప్ సాలికేలు తెలిపారు. ఈమేరకు శనివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈకార్యక్రమంలో కవలలను వారి వయస్సుల ఆధారంగా నాలుగు విభాగాలుగా విభజించి విజ్ఞానం వినోదం వేళవించిన పలు రకాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 6నెలల వయస్సు నుంచి 60ఏళ్ల వరకు నాలుగు విభిన్న విభాగా లుగా ఈపోటీలు ఉంటాయన్నారు. కేటగిరి ఏలో 6నెలల నుంచి 3సంవ త్సరాల వరకు, కేటగిరి బిలో 4సంవత్సరాల నుంచి 10 సంవ త్సరాల వయస్సువరకు, సికేటగిరీలో 11నుంచి 25 సంవత్సరాల వయ స్సు, డికేటగిరీలో 26 అంతకంటే ఎఱ్ఱవ వయస్సుకలవారికి పోటీలు జరు గుతా యన్నారు. ఈకార్యక్రమంలో ప్రాజెక్ట్ చైర్మన్ సుధన్వ మరిపల్లి, నవీన్ మాజే టి, వినోద్ కోడారపు తదితరులు పాల్గొన్నారు.

నేడు పాతబస్తీ హనుమాన్‌నగర్‌లో మెగా హెల్త్ క్యాంప్

యాకుత్‌పుర, ఆగస్టు 20, ప్రభాతవార్త : ఆదివారం మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించనున్నట్లు పాత నగర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆకుల శ్రీ రాములు,వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుపతి శివకుమార్,రాజేష్ మెడికల్ హాల్ ఎండి రామకృష్ణలు తెలిపారు.ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటలు వరకు హనుమాన్‌నగర్‌లోని సాయి కృప వసంత బాన్‌క్వీట్ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం జరుగుతుందని వారు తెలియజేశారు. గుండె, డెంటల్, కంటి పరీక్షలతో పాటు షుగర్, టుడికో, ఇసిజి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నామని వారు తెలిపారు. అవసరం ఉన్న వారికి కంటి ఆపరేషన్లు చేయబడుతుందని, అదే విధంగా కళ్ల అద్దాలు కూడ పంపిణీ చేయనున్నామని వారు తెలియజే శారు. ఓం మాణిక్వేశ్వరి మాతా ఆశీస్సులతో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహిస్తున్నామని వారు తెలిపారు. శాలిబండ లోని రాజేష్ మెడికల్ తరుపున రోగులకు మందులు పంపిణీ చేయనున్నారు. పాతబస్తీ ప్రజలు ఈ అవకాశాన్ని అన్ని విధాల సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

పేట్‌బషీరాబాద్, ఆగష్టు 20, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోకవర్గం జీడిమెట్ల గ్రామం పరిధిలో ఆదివారం శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 8:48 గంటలకు విగ్రహ ప్రతిష్ట, 10గంటలకు దృగ్భతి పూర్తి హుతి, మధ్యాహ్నం 12గంటలకు మహ నివేదన, హారతి, ప్రసాదం, మధ్యాహ్నం 1గంటకు అన్నప్రసాధ కార్యక్రమము నిర్వహించబడును.కావున భక్తులందరు అధిక సంఖ్యలో పాల్గొని విగ్రహ ప్రతిష్ఠాపనను తిలకించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

శ్రీ మహాదేవ్ మందిరం నుంచి శోభా యాత్ర

చార్మినార్, ఆగష్టు 17, ప్రభాతవార్త : శ్యామ్ దివానే చారిటబుల్ ట్రస్ట్ (మలక్‌పేట్) ఆధ్వర్యంలో ఈ నెల 21వ తేదీన చార్మినార్ సమీపంలోని చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి అర్జీ హమారీ మర్జీ తుమ్హారీ శోభా యాత్రను నిర్వహించనున్నామని శ్యామ్ దివానే చారిటబుల్ ట్రస్ట్ సలహాదారులు అరుణ్ డాకోతియా,చైర్మన్ రమాకాంత్ సభ్యులు ఫంకజ్ కుమార్ అగర్వాల్‌లు తెలిపారు. మలక్‌పేట్ శ్యామ్ దివానే చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌లోని మహేంద్రాహిల్స్‌లో పహాడి శ్యామ్ మందిరం నిర్మాణం జరుగతున్న నేపథ్యంలో ఆదివారం ఉదయం 8 గంటలకు చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరం నుంచి అర్జీ హమారీ మర్జీ తుమ్హారీ శోభా యాత్ర ప్రారంభం అవుతుందని తెలిపారు.కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు పలువురు ప్రముఖులు పాల్గొంటున్నారని వారు తెలిపారు.

అర్చనకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం

ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న వి.శ్రీనివాస్‌గౌడ్

సైఫాబాద్, ఆగస్టు 20, ప్రభాతవార్త : మాంగళ్యం ఫౌండేషన్, రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో రవీంద్రభారతిలో జరిగిన 75వ స్వతంత్ర భారత వజ్రోత్సవ వేడుకలలో కరీంనగర్‌కు చెందిన అర్చన పండుగ ఐదు చరణాలతో కూడిన సంపూర్ణ జనగణమన జాతీయ గీతాన్ని 75 సార్లు నిర్వరామంగా గానం చేసి వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర సాంస్కృతిక శాఖ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ వేదికపైన అర్చనను ఘనంగా సత్కరించి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం కార్పోరేషన్ ఛైర్మన్ ఉప్పుల శ్రీనివాస్‌గుప్తా, అధికార భాషా సంఘం ఛైర్మన్ మంత్రి శ్రీదేవి, గౌడ హాస్టల్ ఛైర్మన్ పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్, నాచగోని రాజయ్య, మొగళ్ళ అశోక్‌గౌడ్, జయశంకర్, మనికొండ మున్సిపల్ వైస్-ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, తెరాస ఫ్లోర్ లీడర్ రామకృష్ణారెడ్డి, శ్రీరాములు, వసంతచౌహాన్, రూపారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవాస్థానం నందు రంగోలి వేడుకలు

సంజీవరెడ్డి నగర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : బల్కంపేట శ్రీ ఎల్లమ్మ పోచమ్మ దేవస్థానం నందు శ్రావణమాసం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక అలంకారం నిర్వహించారు. అనంతరం దేవదాయ ధర్మాదాయ శాఖ, తెలంగాణ రాష్ట్రం ఉత్తర్వుల మేరకు దేవస్థానం నందు భారత స్వాతంత్ర వజ్రోత్సవాలను పురష్కరించుకుని దేవస్థానం వెనుక భాగంలో గల విఐపి కాంప్లెక్స్ నందు రంగోలి కార్యక్రమం నిర్వహించినట్ల సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిని ఎస్.అన్నపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఫౌండర్ ట్రస్టీ కె.సాయిబాబాగౌడ్, అర్చకులు, సిబ్బంది, పాల్గొన్నారు.

కళలు సంస్కారాన్ని నేర్పుతాయి

చిక్కడపల్లి : కళలు సంస్కారాన్ని నేర్పుతాయని వక్తలు పేర్కొన్నారు. శ్రీ శ్యామగాయత్రి మ్యూజిక్ అకాడమి ఆధ్వర్యంలో జీవిఆర్ ఆరాధన సంస్థ అధినేత గుదిబండి వెంకటరెడ్డి, ప్రముఖ న్యూస్‌రీడర్ ఎన్.దేవిరెడ్డికి జీవిత సాఫల్య పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగింది. కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా హాజరై రిటైర్డ్ ఏస్‌బి ఉన్నతాధికారి, ప్రముఖ గాయకుడు చింతలపూడి త్రినాథరావు, కవి, రచయిత పెద్దూరి వెంకటదాసు హాజరై పురస్కారాలను ప్రదానం చేశారు.

స్వార్థ రాజకీయాల వల్లే మునుగోడు ఉప్పఎన్నిక - మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, ఆగస్టు 20, ప్రభాతవార్త : స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మునుగోడు ఉప ఎన్నికలు అనివార్యంగా మారాయని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. వెస్ట్ మారేడ్‌పల్లి షెనాయ్ నర్సింగ్ హోమ్ వద్దగల మున్సిపల్ గ్రౌండ్ నుంచి మునుగోడు సభకు వెళ్ళే వాహనలా భారీ ర్యాలీని మంత్రి తలసాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ఎమ్మెల్యేలు గెలిచిన నియోజకవర్గాలకు కేంద్రం నుంచి ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలన్నారు. మునుగోడు నియోజకవర్గం ఉప ఎన్నికలలో టీఆర్ఎస్ విజయాన్ని ఎవరూ ఆపలేరని తెలిపారు. ఈ కార్యాక్రమంలో ఎమ్మెల్సీ బండ ప్రకాష్, టీఆర్ఎస్ సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ శేషుకుమారి, పద్మారావునగర్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్ గౌడ్, టీఆర్ఎస్ నాయకులు కొలన్ బాలరెడ్డి పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న త

మునుగోడు సభకు తరలిన టిఆర్ఎస్ నాయకులు

నార్సింగి : మునుగోడులో జరిగిన సీఎం కేసీఆర్ సభకు బండ్లగూడ జాగీర్ కార్పొరేషన్ నుంచి మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ నేతృత్వంలో పెద్ద ఎత్తున టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కేసీఆర్ నాయకత్వం వర్ధిల్లాలి... జై టీఆర్ఎస్... అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేస్తూ, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌తో కలిసి మునుగోడు సభకు తరళి వెళ్లారు. సభకు వెళ్లిన వారిలో కార్పొరేషన్ టీఆర్ఎస్ అధ్యక్షులు గోకరి సురేష్‌గౌడ్, నాయకులు ప్రవీణ్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

బండ్లగూడ నుంచి బయలుదేరుతున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, మేయర్ మహేందర్‌గౌడ్‌ల దృశ్యం

హైదరాబాద్ : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు చైతన్యపురి డివిజన్‌నుంచి తెరాస నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, మహిళ అధ్యక్షురాలు నాగలక్ష్మి, జ్యోతి, పాలడుగు కృష్ణ, కార్మికశాఖ అధ్యక్షులు జలంధర్, సంతోష్ యాదవ్, కళ్యాణ్, జైపాల్, రమేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్యపురి నుంచి తరలుతున్న టిఆర్ఎస్ నాయకులు

తార్నాక : మునుగోడు నియోజక వర్గంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా దీవేన సభకు మాల్లాపూర్ కార్పొరేట్ పన్నాల దేవేందర్‌రెడ్డిఆధ్వర్యంలో టీ ఆర్ఎస్ శ్రేణులు భారిగా సంఖ్యలో కార్లలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిన్ అధ్యక్షుడు పళ్ల కిరణ్ కుమార్‌రెడ్డి బోదాసు లక్ష్మినారాయణ, ఎస్‌వి. శివకుమార్, కుంటి కృష్ణ, తండా వాసు గౌడ్, పైళ్ల ప్రవీణ్, నాగారం శంకర్ నాయక్, పొన్నాల మహేందర్, పీరు నాయక్, సీతల విజయ్, రాపోలు శ్రీనివాస్, నాగారం చంద్రశేఖర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

మునుగోడుకు బయలుదేరుతున్న తెరాస శ్రేణులు

సంజీవరెడ్డి నగర్ : మునుగోడు అభివృద్ధి కేవలం టిఆర్ఎస్‌తోనే సాధ్యమని తెరాస శ్రేణులు పేర్కొన్నారు. శనివారం అమీర్‌పేట డివిజన్ నుండి మునుగోడులో నిర్వహిస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ప్రజా దీవెన సభకు ర్యాలీగా బయలుదేరారు.

ర్యాలీగా వెళ్లు తున్న టీఆర్ఎస్ నాయకులు

అడ్డగుట్ట : డిప్యూటీ స్పీకర్ పద్మారావుగౌడ్ ఆదేశాల మేరకు అడ్డగుట్ట కార్పోరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మునుగోడు ప్రజా దీవెన సీఎం సభకు అడ్డగుట్ట టీఆర్ఎస్ నేతలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నాయ కులు లింగాని శ్రీనివాస్, నక్కమధు, సత్తయ్య గౌడ్, పాలకుర్ల శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, వసంత, అమర్, మహమ్మద్, గౌస్, మోహన్, నర్సింగ్, అయోధ్య, వడ్లూరి రవి, ప్రమీళ, మల్లేష్, శంకర్, రాజు తధితరులు పాల్గొన్నారు.

గ్రామ దేవతలతో పాటు సూర్యచంద్రుల విగ్రహ ప్రతిష్టాపన సర్వదేవతల కటక్షమే

- శ్రీశ్రీశ్రీ జడల మైసమ్మ, పోచమ్మ, భవానీ మాతల దేవాలయాల ఏర్పాటు

- గ్రామ సంక్షేమం కోసం బొడ్రాయి ప్రతిష్ఠ

- కొత్తూర్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆర్థిక సహకారంతో గ్రామానికి అపూర్వ వైభోగం

కొత్తూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : తరిగిపోని శిల్పకళలు, చారిత్రక కట్టడాలకు పుట్టినిల్లు మన భారతదేశం. భవిష్యత్ తరాలకు విజ్ఞానం అందించేలా భారతదేశాన్ని పాలించిన అనేక మంది రాజులు తమ పాలనలో శిల్పకళలను, ఆలయాలను ఇతర ఆధ్యాత్మిక కట్టడాలను నిర్మించారు. అయితే ఈ ఆధునిక కాలంలో మన అవసరాల కోసం ఎంతో విలువైన ఆయా కట్టడాలను కాలగర్భంలో వదిలేస్తున్నాం. అలా కాలగర్భంలో కలిసిపోయిన చారిత్రక ఆలయాలు ఎన్నో ఉంటాయి. పచ్చని పల్లె సీమల్లో జీర్ణావస్థలో ఉన్న ఆలయాలను గుర్తించి వాటిని పునర్మిస్తూ ఆధ్యాత్మికతకు జీవం పోస్తూ గ్రామీణుల్లో దైవభక్తిని పెంపొందించేలా తోడ్పాటు అందిస్తున్న గ్రామం మల్లాపూర్. కొత్తూర్ మండలం మల్లాపూర్ గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో కొత్తూర్ మండల ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఆర్థిక సహకారంతో నాలుగు కోవెలలు అంగరంగ వైభవంగా తీర్చిదిద్దుకున్నాయి. అంతేకాకుండా వీటికి తోడు అనాదిగా గ్రామంలో ఉన్న సూర్యచంద్రుల విగ్రహాలతో పాటు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గ్రామంలో ఆధ్యాత్మికతను ఉట్టిపడేలా చేస్తున్నారు. దీనికి కర్త క్రియ కర్మ సింహభాగ నిధులతో కొత్తూర్ మండల పరిషత్ అధ్యక్షులు పిన్నింటి మధుసూదన్‌రెడ్డి వ్యవహరిస్తుండగా గ్రామస్థులు ఆయనకు ఆర్థిక తోడ్పాటునందిస్తున్నారు. సుమారు రూ.75లక్షల నిధులతో గ్రామంలో నాఆలుగు కోవెలలను నిర్మించారు. 100 సంవత్సరాలకు పైగా చరిత్ర గల జడల మైసమ్మ, పోచమ్మ, భవానీ మాత, సూర్యచంద్రుల పునర్మిర్మాణ కార్యక్రమాలు విశిష్టతను సంతరించుకున్నాయి. కొత్తూర్ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి ఈ ఆలయాల పునర్నిర్మాణంతో పాటు నూతన దేవాలయాల ఏర్పాటుకు చొరవ చూపి గ్రామానికి పూర్వవైభవం తెచ్చారు. ఇట్టి దేవాలయాలు నేడు 21, 22వ తేదీల్లో అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 11గంటలకు గోమాత ప్రవేశం, యాగశాల ప్రవేశం, వాస్తూ పూజ, పుణ్యాహవచనం, గణపతి పూజ, కలశపూజ, అష్టదిక్పాల కుల పూజ, నవగ్రహ పూజ, అంకురారోహణ, విగ్రహ సంస్కరణ, అగ్ని ప్రతిష్ట, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయి. అదేరోజు సాయంత్రం విగ్రహ అభిషేకం, జలాధివాసం క్షీరాభిషేకం, పుష్పాదివాసం, శయనాధివాసం, ప్రదోషకాల హారతి, మంత్రపుష్పం, తీర్థప్రసాద వితరణ ఉంటుంది. ఆగస్టు 22న ఉదయం 8గంటల నుండి ఆవాహిత దేవతార్చన, ప్రతిష్టాంగహావనములు, శ్రీసూక్తం,అభిషేకం, అలంకారంతో పాటు జడల మైసమ్మ, పోచమ్మ, భవాని మాత, సూర్యచంద్రులు, బొడ్రాయి ప్రతిష్ట, మంత్రపుష్పం, పూర్ణాహుతిఇ, బలి, మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయన్నారు. గ్రామ ప్రజల సహకారంతో ఈ దైవకార్యాల కోసం ప్రజలు సహకరించాలని దేవాలయ కమిటీ ఈ సందర్భంగా పేర్కొంది. ఈకార్యక్రమాలకు ముఖ్యఅతిథులుగా స్థానిక ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌తో పాటు పలువురు ప్రముఖ ముఖ్యనేతలు పాల్గొంటారన్నారు. అదేవిధంగా వివిధ గ్రామాల్లో వచ్చే ప్రజల ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతనలో పాల్గొని దైవకృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

నేడు ఘణాపూర్‌లో బోనాలు

ఘట్‌కేసర్, ఆగష్టు 20, ప్రభాతవార్త : ఘట్‌కేసర్ మండలం ఘణాపూర్‌లో ఆదివారం బోనాల ఉత్సవాలు జరుగనున్నాయి. గ్రామదేవతలు పోచమ్మ, మైసమ్మ, ఎల్లమ్మ దేవాలయాలను రంగులు, మామిడి తోరణాలు, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. గుట్ట పక్కన నూతనంగా నిర్మించిన రేణుక ఎల్లమ్మ ఆలయంలో అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించేందుకు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో శనివారం ఎల్లమ్మ తల్లి విగ్రహాన్ని ఊరేగించారు. బోనాల సందర్భంగా గ్రామంలో రోడ్లు శుభ్రం చేసి పారిశుద్ధ్య చర్యలు, వీధిదీపాలు ఏర్పాటు చేశామని సర్పంచ్ బద్దం గోపాల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం గ్రామస్తులు బోనాలను ఊరేగింపుగా తీసుకువెళ్లి అమ్మవార్లకు నైవేద్యం సమర్పించనున్నారు. పూజారులు, ఒగ్గు కళాకారుల మంత్రోచ్చారణాలతో రేణుకా ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరిపిన అనంతరం అమ్మవారి కళ్యాణోత్సవం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని నిర్వహకులు తెలిపారు.

కుటుంబ కలహాలతో తల్లీ, పిల్లలతో ఆత్మహత్యా యత్నం

- చికిత్స పొందుతు మరణించిన కుమారుడు

చికిత్స పొందుతున్న సరిత

మృతుడు కార్తీక్

అల్వాల్, ఆగస్టు 20, ప్రభాతవార్త : కుటుంబ కలహాలతో తల్లి ఇద్దరు పిల్లలతో ఆత్మహత్య యత్నానికి ప్రయత్నించగా కుమారుడు మరణిం చిన ఘటన అల్వాల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగిం ది. పోలీసులు తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. కానాజీగూడ ప్రుడెన్షియల్ బ్యాంక్ కాలనీలో నివాసం ఉంటున్న ప్రైవేటు ఉద్యోగి రమేష్ వివాహం 15 సంత్సరాలు క్రితం సరిత(35)తో జరిగింది. దంపతులకు మేఘన(14), కార్తీక్(12) ఇద్దరు సంతానం ఉన్నారు. ఆర్థిక పరమైన ఇబ్బందులు కారణంగా ఇటీవల కుటుంబంలో కలహాలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం రమేష్ పని నిమిత్తం వరంగల్‌కు వెళ్ళాడు. శనివారం తెల్లవారు జాము సమయంలో సరిత ఇద్దరు పిల్లలకు విషయం ఇచ్చి తాను తాగి ఆత్మహత్యకు ప్రయత్నించింది. పిల్లలుతో పాటుగా ఆమె కూడా అపస్మారక స్థితిలోకి వెళ్ళింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో ముగ్గురిని పోలీసులు వైద్యం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ కార్తీక్ చని పోగా సరిత మేఘన ప్రాణాపాయంతో కొట్టు మిట్టాడుతున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

పోటీతత్వంతోనే మహిళా సామర్థ్యం మరింతగా గుర్తింపు

- డిప్యూటీ కమిషనర్ ప్రశాంతి

మహిళలకు గుర్తింపుపత్రాలను అందజేస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి, డిప్యూటీ ప్రాజెక్టు అధికారి హరిప్రియ

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : ఏరంగంలోనైనా పోటీతత్వం వుంటేనే సామర్థ్యం వెలుగులోకి వస్తుందని గాజులరామారం సర్కిల్ ఉపకమిషనర్ ప్రశాంతి అన్నారు. 75వ సంవత్సరమైన ఆజాదీకీ అమృత్ మహోత్సవాల సందర్భంగా శనివారం గాజులరామారం సర్కిల్ కార్యాలయ ఆవరణలో మహిళలకు రంగోళీ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా పారిశుద్ధ్య, ప్రాజెక్టు విభాగంతోపాటు వివిధ విభాగాల సిబ్బందికి నిర్వహించిన పోటీలలో ఆమె గెలుపొందిన మహిళలకు బహుమతుల ప్రధానం, ప్రశంశా పత్రాలను అందజేశారు. ఈసందర్భంగా సర్కిల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ప్రతిభ పాటవాలు ఏఒక్కరి సొత్తుకాదని పోటీతత్వంలో గెలిచినా, ఓటమి పాలైనా సమర్థతతో తిరిగి గెలుపంఒంది సామర్థ్యాన్ని రుజువు చేసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళలు స్వయం పోశకాలుగా ఎదిగి కుటుంబానికి, సమాజానికి ఆదర్శంగా నిలిచి అనుకున్న లక్ష్యాలను సాధించాలని సూచించారు. స్వశక్తితో విజయం సాధించి సాటివారికి స్ఫూర్తిగా మారాలని ఆమె విజ్ఞప్తిచేశారు. స్వయం ఉపాధి పథకాల ద్వారా తాము ఆర్థికంగా ఎదుగుతూ మరికొందరికి ఉపాధిని కల్పించేందుకు కృషిచేయాలని సూచించారు. సర్కిల్ డిప్యూటీ ప్రాజెక్టు అధికారి హరిప్రియ మాట్లాడుతూ మహిళలకు వివిధరంగాలలో ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాకాలను వివరించారు. కార్యక్రమంలో సర్కిల్ కమ్యూనిటీ అధికారులు సాయి క్రిష్ణ, కిశోర్‌కుమార్, కనకమల్లు, పాపగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజుల దోపిడిని నిరసిస్తూ బిజెవైఎం మహాధర్నా

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న దోపిడీకి పోరాటం ఉధృతం చేస్తామని భారతీయ జనతా యువమోర్చా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కన్వీనర్ సాయి రామ్‌రెడ్డి హెచ్చరించారు. బిజెవైఎం రాష్ట్రకమిటీ పిలుపుమేరకు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ పరిధి చింతల్‌లోని ఓ ప్రయివేట్ జూనియర్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ ఫీజుల దోపిడి అరికట్టాలని హెచ్చరించారు. జిల్లా ఉపాధ్యక్షులు, యువయోర్చా ప్రభారి బావిగడ్డ రవి, బిజెవైఎం రాష్ట్రనాయకులు, ఒక్కంటి దయాకర్, డివిజన్ అధ్యక్షులు ఈశ్వర్‌రెడ్డి, మనీష్, జాలా సందీప్‌కుమార్, శ్రీకాంత్, అదిత్యల ఆధ్వర్యంలో బిజెవైఎం నాయకులు, కార్యకర్తలు చింతల్‌లో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫీజుల నియంత్రణపై తక్షణం దిగిరాకపోతే రానున్న కాలంలో ఆందోళనలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఆందోళన చేస్తున్న బిజెవైఎం నాయకులు

కుటుంబ పాలకులను గద్దె దించేది బీజేపీ పార్టీయే

కొత్తూర్, ఆగస్టు 20, ప్రభాతవార్త : అటు కేంద్రంలో ఇటు తెలంగాణ రాష్ట్రంలో కుటుంబ పాలకులను గద్దెదించేది బీజేపీ పార్టీ అని తెలంగాణ విమోచన కమిటీ చైర్మెన్ నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి తెలిపారు. శనివారం కొత్తూర్ పురపాలికలో బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేపీ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ఎర్రవెల్లి నాగరాజుచారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న నెల్లి శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దేవల్లి ఆశోక్‌గౌడ్ పాల్గొన్నారు. ఈసమావేశంలో వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబ పాలన వల్ల రాష్ట్రం దినవ్యవస్థలో పడిపోయిందని రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రం కూడా దీని వ్యవస్థకు చేరుతుందని మండిపడ్డారు. ఆదివారం తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్ ఆధ్వర్యంలో జరగనున్న మునుగోడ భారీ బహిరంగ సభలో బీజేపీ సత్తా చూపాలని పిలుపనిచ్చారు. హూజురానగర్ ఉపెన్నికల తరహాలోనే మునుగోడు ఎన్నికలు జరగనున్నాయి. మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్వచ్ఛందంగా తన పదవికి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి అమిత్‌షా సమక్షంలో మునుగోడు భారీ బహిరంగ సభలో చేరనున్న కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి శుభాభినందనలు తెలియజేస్తూ, మునుగోడు గడ్డ బీజేపీ అడ్డా కావడం ఖాయమన్నారు. రాబోవు ఎన్నికల్లో కూడా ప్రజలు టీఆర్ఎస్ అధికార పార్టీకి గుణపాఠం చెప్పి బీజేపీ పార్టీని అధికారంలోకి తీసుకువస్తారని ధీమా వ్యక్తం చేశారు. దొరల పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరపడ్డాయి. ఉపఎన్నిక ఏ నియోజకవర్గంలో అయితే వస్తదో ఆ నియోజకవర్గంలో మాత్రమే అధికార టీఆర్ఎస్ పార్టీ వరాల జల్లు కురిపించి ప్రజలను మభ్యపెట్టి ఓటర్లను కొనే ప్రయత్నం చేస్తుందన్నారు. ఏ నియోజకవర్గంలో ఉప ఎన్నికలు వచ్చిన ఎ న్ని కోట్లు వరాలు జల్లు కురిపించిన కూడా ప్రజలు మాత్రం బీజేపీ పార్టీకే మొగ్గు చూపుతారని ధీమా వ్యక్తం చేశారు. మాణిక్యం, మోహన్‌సింగ్, సుధాకర్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

మునుగోడుకు బయలుదేరిన టిఆర్ఎస్ శ్రేణులు

యాచారం, ఆగస్టు 20, ప్రభాతవార్త : మునుగోడులో జరగనున్న సిఎం కెసిఆర్ ప్రజా దీవెన సభకు మండలం నుండి టిఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వాహనాల్లో బయలుదేరి వెళ్లారు. ముందుగా గ్రామాల్లో వాహనాలతో ర్యాలీ నిర్వహించి అనంతరం ర్యాలీగా సభకు బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య, మాజీ జడ్పీటీసీ, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్నాటి రమేష్‌గౌడ్, మేడిపల్లి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, నందివనపర్తి ఉప సర్పంచ్ గోవర్ధన్‌రెడ్డి, కాజు, మండలి గోపాల్ పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS

FOR SALE

★ KARMANGHAT X ROADS DPH School Road Raghava Cly R 3, P 3, 166 Yds each 3 Nos 75WX36D West Face LRS Appvd **Ph: 8096039840**

(Ro.No.25861)

RECRUITMENT

★ Reqd Women Delivery Bike riders in HYD. Part-time/Full-time. Fixed Salary 10K - 20K per month. **Contact 8978862299.**

(Ro.No.23596)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడంతో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడింది

- జస్టిస్ నిమ్మనారాయణ

చిక్కడపల్లి, ఆగస్టు 20, ప్రభాతవార్త : వ్యాపారవేత్తలు రాజకీయాల్లోకి రావడంతో ప్రజాస్వామ్యానికి ప్రమా దం ఏర్పడిందని విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నిమ్మనారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం లోక్‌జన జాగృతి వికాస్ పరిషత్ ఆధ్వర్యం లో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'ఓటు చైతన్య యాత్ర' సన్నాహక సమావేశం నిర్వాహక సంస్థ అధినేత కె.ప్రజ్యోత్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన జస్టిస్ నిమ్మ నారాయణ మాట్లాడుతూ ఓటుపై ప్రజల్లో మరింత చైతన్యం రావాల్సిన అవసరం ఉందని, ప్రజలు ఓటున ఆయుధంగా మార్చుకోవాలని అన్నారు. ప్రజ్యోత్‌కుమార్ మాట్లాడుతూ ప్రజలందరికి కూడు, నీడ, విద్య, వైద్యం అందాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్య బద్దంగా ఎన్నికలు, అభివృద్ధి నినాదంతో 'ఓటు చైతన్య యాత్ర' కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డిఎం.రవిప్రసాద్, తెలంగాణ జేఏసీ చైర్మన్ కోల జనార్దన్, వినయ్‌బాబు, పి.కిరణ్‌కుమార్, హైకోర్టు న్యాయవాది జగన్మోహన్ మూదిరాజ్, అనితారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నిమ్మనారాయణ

పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రిక అందజేత

యాచారం, ఆగస్టు 20, ప్రభాతవార్త : మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట, ఆలయ ప్రారంభోత్సవానికి సర్పంచ్ కంబాలపల్లి ఉదయశ్రీ, మాజీ సర్పంచ్ వర్ధవత్ రాజునాయక్, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డిలకు శనివారం ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఆలయ నిర్మాణానికి చంద్రశేఖర్‌రెడ్డి తన స్వంత భూమిని, అధిక శాతం నిధులను అందజేసినందున ఆయనకు ఆలయ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ సర్పంచ్ రాజునాయక్ తమ వెంట వెన్నంటి ఉండి సహాయ సహకారాలు అందజేశారని, సర్పంచ్ ఉదయశ్రీ సహాయ సహకారాలు మర్చిపోలేమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరాఠీ యాదయ్య, చెట్టిమల్ల శాంతయ్య, బండి ఈశ్వర్, గోరేటి సత్యనారాయణ, కాలే యాదయ్య, తెలగమల్ల రవీందర్, బండి అలెగ్జాండర్, పెరుమాండ్ల స్వామి, పెరుమాండ్ల శేఖర్, మరాఠీ గణేష్, భూపతి రామకృష్ణ, తెలగమల్ల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా బహిరంగసభకు మునుగోడు తరలివెళ్లాలి

ఘట్‌కేసర్, ఆగష్టు 20, ప్రభాతవార్త : మునుగోడులో ఆదివారం జరుగనున్న అమిత్‌షా బహిరంగసభకు ఘట్‌కేసర్ మున్సిపల్, మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలివెళ్లాలని మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ పిలుపునిచ్చారు. ఘట్‌కేసర్ మోడి సన్‌షైన్ పార్కు కాలనీలో శనివారం బిజెపి ముఖ్యనాయకులతో సభ సన్నాహాక సమావేశం నిర్వహించారు. మునుగోడు ఎమ్మెల్యే పదవికి రాజగోపాల్‌రెడ్డి రాజీనామా చేసి ఆదివారం కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమక్షంలో మునుగోడులో బిజెపిలో చేరుతున్న సందర్భంగా బహిరంగసభకు తరలివెళ్లేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్, మండలశాఖ అధ్యక్షులు ప్రవీణ్‌రావుల ఆధ్వర్యంలో బహిరంగసభకు తరలివెళ్లే అంశంపై నాయకులు చర్చించారు. ఈసమావేశానికి ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ అమిత్‌షా సభకు అధిక సంఖ్యలో పార్టీ శ్రేణులను తరలించేందుకు సమన్వయంతో పనిచేయాలన్నారు. జిల్లా కార్యవర్గసభ్యులు సోమసాని రమేశ్, మున్సిపల్, మండల ప్రధాన కార్యదర్శులు గుండ్ల రామతీర్థ, కొటగిరి ప్రభంజన్‌గౌడ్, బిజెవైఎం అధ్యక్షులు విక్రాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి

యాచారం, ఆగస్టు 20, ప్రభాతవార్త : మాజీ ప్రధాని, దివంగత రాజీవ్ గాంధీ 78వ జయంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల భాస్కర్ మాట్లాడుతూ దేశంలో మొట్టమొదటగా ఐటి రంగాన్ని ప్రవేశపెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడాచు. ఐటి, టెలికాం రంగ విప్లవ పితామహుడిగా, డిజిటల్ ఇండియా రూపశిల్పిగా ఎప్పటికీ దేశ ప్రజల మనస్సులో గుర్తుండిపోతాడన్నారు. అదే విధంగా రాబోయే రోజుల్లో కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం ప్రతి ఒక్క కార్యకర్త సైనికుల్లా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపురం రాజేష్, మండల యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పాశం జయప్రకాష్, నాయకులు గడల శ్రీను, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బాబగూడలో ముగ్గుల పోటీలు

శామీర్‌పేట, ఆగస్టు 20, ప్రభాతవార్త : స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని బాబగూడ గ్రామంలో మహిళలు ముగ్గుల పోటీల కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం శామీర్‌పేట మండలంలోని బాబగూడ గ్రామ సర్పంచు ఎం.లత ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు జరిగాయి. స్వతంత్ర భారత వజ్రోత్సవాలను పురస్కరించుకుని జరిగిన ముగ్గుల పోటీలు రోడ్లపై, రోడ్ల పక్కన ముగ్గులు రంగురంగుల అలంకరణలతో ముగ్గుల పోటీలు అందరిని ఆకట్టుకున్నాయి. దీనిలో గ్రామ సర్పంచు ఎం.లతతో పాటు పంచాయతీ కార్యదర్శి నారాయణగౌడ్, పలువురు ప్రజాప్రతినిధులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

ఘట్‌కేసర్, ఆగష్టు 20, ప్రభాతవార్త : ఘట్‌కేసర్ మండలంలో శనివారం మాజీ ప్రధానమంత్రి రాజీవ్‌గాంధీ 78వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఘట్‌కేసర్ మున్సిపల్, చౌదరిగూడ, ఎదులాబాద్, ఘణాపూర్ తదితర గ్రామాల్లో రాజీవ్‌గాంధీ విగ్రహానికి, చిత్రపటాల కు పూలమాళలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా దేశానికి రాజీవ్‌గాంధీ అందించిన సేవలను నాయకులు కొనియాడారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ సమన్వయకర్త టి.వజ్రేశ్‌యాదవ్, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వి.మహేశ్‌గౌడ్, వైఎస్ ఎంపిపి కె.జంగమ్మ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కె.రాజేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పి.బాబురావుగౌడ్, ఎంపిటిసి సభ్యులు పి.భాస్కర్‌రెడ్డి, జి.రవి, మాజీ సర్పంచ్ ఎన్.రూప్‌సింగ్‌నాయక్, ఎస్‌టిసెల్ మేడ్చల్ అధ్యక్షులు ఎన్.సురేశ్‌నాయక్, వార్డుసభ్యులు ఆర్.బోజిరెడ్డి, అరుణ, లలిత, సిహెచ్.భాస్కర్, సొసైటీ డైరక్టర్ కె.ఉదయ్‌కుమార్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కె.అశోక్, మున్సిపల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.సంజీవరెడ్డి, నాయకులు కె.అంజనేయులుగౌడ్, బి.నాగేశ్‌గౌడ్, ఎం.ముత్యాలుయాదవ్, అంజనేయులు, రహమా

మునుగోడు సభకు తరలివెళ్లిన టిఆర్ఎస్ శ్రేణులు

మునుగోడు ప్రజా దీవెన సభకు వెళుతున్న పార్టీ నేతలకు స్వాగతం పలుకుతున్న మంత్రి మల్లారెడ్డి, ఎమ్మెల్యేలు

ప్రజా దీవెన సభకు వెళుతున్న ఆజం అలీ, అనితానాయక్ తదితరులు

మునుగోడు ప్రజా దీవెన సభకు వెళుతున్న సామ సుందర్‌రెడ్డి

మునుగోడు సభకు వెళుతున్న ర్యాలీని ప్రారంభిస్తున్న కార్పోరేటర్ పన్నాల

ఉప్పల్, మలక్‌పేట, హయత్‌నగర్, సైదాబాద్, నేరెడ్‌మెట్, ఎల్.బి.నగర్, తార్నాక, ఆగస్టు 20 ప్రభాతవార్త : మునుగోడులో జరుగుతున్న ప్రజాదీవెన సభకు ఉప్పల్ నుంచి పలువురు పార్టీ నేతలు ర్యాలీగా తరలివెళ్లారు. ఉప్పల్ హెచ్ఎండిఏలో లేఅవుట్ స్వాగతం ద్వారం వద్ద భారీ వేదిక నిర్మించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి మంత్రి మల్లారెడ్డి, జిల్లా అధ్యక్షుడు శంబీపూర్ రాజు, ఎమ్మెల్యేలు బేతి సుభాష్‌రెడ్డి, కాలేరు వెంకటేష్, అరికెపూడి గాంధీ, కెపి వివేకానంద, మాగంటి గోపినాథ్, దానం నాగేందర్, పలువురు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, ఇతర నాయకులు పాల్గొన్నారు. స్వాగతం వేదిక వద్ద డప్పు వాయిద్యాలతో నేతలు హంగామా చేశారు. నృత్యాలతో అదరగొట్టారు. అనంతరం ర్యాలీగా మునుగోడుకు తరలివెళ్లారు.

టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి : ఆజం అలీ... టిఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని మలక్‌పేట నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంఛార్జి ఆజం అలీ, నగర వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనితానాయక్‌లు పేర్కొన్నారు. మునుగోడులు నిర్వహించనున్న ప్రజా దీవెన సభకు ఆజంపురనుండి నాయకులు కార్యకర్తలతో భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి సిఎం కెసిఆర్ ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ భూమేష్, డైరెక్టర్లు బట్కిరి విద్యానంద్, నరేష్, మైల రవికాంత్, రాముయాదవ్, లలిత, ప్రవీణ్, యాదగిరి, సల్మాన్‌ఖాన్, హయ్యత్ హుస్సేన్ హబీబ్, జగన్, కామేష్, మారుతి, శ్రీనివాస్‌రెడ్డి, రాధ, వంజరి ప్రవీణ్‌కుమార్, బాబు సుధాకర్, లాయక్‌అలీ, అమరేందర్‌గౌడ్, మోహన్‌రాజ్ పాల్గొన్నారు. అదేవిధంగా మూసారాంబాగ్ డివిజన్ నుండి తీగల సునరితారెడ్డి ఆధ్వర్యంలో ప్రజా దీవెన సభకు నాయకులు, కార్యకర్తలతో కలిసివెళ్లారు.కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు చల్లూరి రఘునందన్‌రెడ్డి, అభిషేకం, తీగల అజిత్‌రెడ్డి, శశిధర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

కార్పోరేటర్ పన్నాల ఆధ్వర్యంలో... మునుగోడు నియోజకవర్గంలో జరిగిన సీఎం కేసీఆర్ ప్రజా దీవేన సభకు మాల్లాపూర్ కార్పోరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో టీఆర్ఎస్ శ్రేణులు భారిగా సంఖ్యలో కార్లలో తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ డివిన్ అధ్యక్షుడు పళ్ల కిరణ్ కుమార్‌రెడ్డి బోదాసు లక్ష్మినారాయణ, ఎస్‌వి. శివకుమార్, కుంటి కృష్ణ, తండా వాసు గౌడ్, పైళ్ల ప్రవీణ్, నాగారం శంకర్ నాయక్, పొన్నాల మహేందర్, పీరు నాయక్, సీతల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట పరిధిలో... మునుగోడులో శనివారం జరిగిన ప్రజాదీవెన సభకు రోడ్డుమార్గంలో వెళ్లిన కేసీఆర్‌కు హయత్‌నగర్ డివిజన్, పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో తెరాస శ్రేణులు స్వాగతం పలికాయి. డివిజన్ పరిధిలో పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షుడు చెన్నగోని శ్రీధర్‌గౌడ్, యువజన విభాగం అధ్యక్షుడు రాకేష్‌కుమార్, మాజీ కార్పొరేటర్ సామతిరుమల్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు భారీగా కార్లతో ర్యాలీగా ముఖ్య మంత్రితో మునుగోడుకు బయలుదేరారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధిలో పార్టీ మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు సిద్ధంకి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, నాయకులు ముఖ్యమంత్రికి ఔటర్‌రింగురోడ్డు వద్ద స్వాగతం పలికి ఆయనతో పాటు మునుగోడుకు తరలివెళ్లారు.

సామ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో... మునుగోడులో జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు యాకుత్‌పుర నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి సామ సుందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడులో టిఆర్ఎస్ గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో సామ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

నేరెడ్‌మెట్ నుండి... మునుగోడులో జరిగే ప్రజా దీవెన సభకు మల్కాజిగిరి సర్కిల్ టిఆర్ఎస్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో సుమారు 150మంది టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్సార్ ప్రసాద్, పాపిరెడ్డి, చెన్నారెడ్డి, మహేష్, శివ, మోహన్, రాజు, యాది, గణేష్, నవీన్, తిక్కం, గోవర్ధన్, కిశోర్, దీన్‌దయాల్, యాది, సోను, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

నాగోల్ నుండి... మునుగోడులో జరుగుతున్న సిఎం కేసీఆర్ బహిరంగ సభకు నాగోల్ నుంచి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యెగ్గే మల్లేశంకురుమ, నాయకులు అనంతుల రాజారెడ్డి, చిరంజీవి, మొగుళ్ల జగన్మోహన్‌రెడ్డి, కట్టా ఈశ్వరయ్యగౌడ్, పల్లె సీతారాములు, శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు తరలివెళ్లారు. అదేవిధంగా కొత్తపేటనుంచి మునుగోడులో జరిగే భారీ బహిరంగ సభకు డివిజన్ మాజీకార్పొరేటర్ జీవీ.సాగర్‌రెడ్డి, కొత్తపేట డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు లింగాల రాహుల్‌గౌడ్, ఉదయ్‌గౌడ్, తాళ్ల శ్రీశైలం, సతీష్, మల్లెపాక యాదగిరి, దీప్‌లాల్‌నాయక్, జహంగీర్‌గౌడ్ పాల్గొన్నారు.

పేదల సంక్షేమం కోసం రాజీవ్‌గాంధీ ఎనలేని కృషి

రాజీవ్ గాంధీకి నివాళులర్పిస్తున్న చల్లా నర్సింహారెడ్డి, యెల్మేటి అమరేందర్‌రెడ్డి, మేయర్ చిగిరింత పారిజాత తదితరులు

మునుగోడుకు పండ్లను తరలిస్తున్న మల్లురవి, మల్‌రెడ్డి రామ్‌రెడ్డి

రాజీవ్‌గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఉప్పల్ సర్కిల్ కాంగ్రెస్ నేతలు

హయత్‌నగర్‌లో రాజీవ్‌గాంధీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

తుర్కయాంజాల్‌లో రాజీవ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న చేస్తున్న సదాశివుడు తదితరులు

రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న శ్రీపాల్‌రెడ్డి తదితరులు

వృద్ధులకు పండ్లు పంపిణీ చేస్తున్న నరసింహారెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, సరూర్‌నగర్, వనస్థలిపురం, హయత్‌నగర్, తుర్కయాంజల్, ఉప్పల్, సైదాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశంకోసం ప్రాణత్యాగం చేశారని, ఆయన సేవలు చిరస్మరణీయమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి, ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి మల్‌రెడ్డి రామ్‌రెడ్డి పేర్కొన్నారు. రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని మునుగోడులోని ప్రతి ఇంటికి పండ్ల పంపిణీ చేసేందుకు కాంగ్రెస్ నేతలు కొత్తపేటలో 50వేల పండ్ల ప్యాకెట్లను సిద్ధం చేసి మునుగోడుకు తరలించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు దేవ భాస్కరరెడ్డి, నాయకులు సంకేపల్లి సుధీర్‌రెడ్డి, బండా సురేందర్ రెడ్డి, లింగాల కిషోర్‌గౌడ్, జైపాల్‌రెడ్డి, నర్సింహాయాదవ్, శ్రీనివాస్, శశిధర్ రెడ్డి, శరత్‌రెడ్డి, మహేష్, నాగరాజు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అదేవిధంగా స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా సరూర్‌నగర్ భారతి మహిళా సంఘంలో అనాథలకు, వృద్ధులకు రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహారెడ్డి పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్‌యాదవ్, సతీష్‌గౌడ్, కిషోర్, చిన్నముదిరాజ్, శోభన్‌బాబు, యాదయ్య, వెంకటేష్ గౌడ్, కార్పొరేటర్లు చల్లా బాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్కేపురంలో... ఆర్కేపురండివిజన్ ఎన్టీఆర్‌నగర్ రాజీవ్‌గాంధీచౌక్‌వద్ద మాజీ ప్రధాన మంత్రి రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు చిలుక ఉపేందర్‌రెడ్డి రాజీవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శేఖర్‌ముదిరాజ్, ప్రేమ్‌నాయక్, అల్లెటి కిరణ్‌కుమార్, కళ్యాణ్, సలీం, మామిడి రామకృష్ణగౌడ్, శ్రీధర్, అక్రమ్, శ్రీకాంత్‌రెడ్డి, జహంగీర్, శ్రావణ్, పవన్ పాల్గొన్నారు.

ఉప్పల్ పరిధిలో... మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా రామంతాపూర్‌లో పలువురు పార్టీ నేతలు రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి ఘన నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు మందముల పరమేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్మన్ మేకల శివారెడ్డి, కంది ఆగిరెడ్డి, తవిడబోయిన గిరిబాబు, సుధాకర్‌రెడ్డి, తెల్కల మోహన్‌రెడ్డి, జలీల్‌పాషా, డివిజన్ అధ్యక్షులు కాలేరు జైనవీన్, ఎం.డి.రఫీక్, ప్రకాష్‌రెడ్డి, కొంపల్లి బాలరాజు, బాకారం లక్ష్మణ్, ఉప్పల్ యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు అకారపు అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కంది శ్రవణ్‌రెడ్డి, చరణ్, కౌశిక్‌యాదవ్, బుక్క సురేష్, లుకాస్,ఉపేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, అల్వాల్ భాస్కర్, రాంరెడ్డి, కోమటిరెడ్డి కృష్ణారెడ్డి, పాలడుగు లక్ష్మణ్, డిల్లీ చంద్రశేఖర్‌రెడ్డి, జీతు, నరేష్, పాల్గొని రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి

బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లో... బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లో శనివారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 78వ జయంతి ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బడంగ్‌పేట్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబావి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో పాత గ్రామ పంచాయతీ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రంగారెడ్డి డిసిసి అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, టిపిసిసి కార్యదర్శి యెల్మేటి అమరేందర్‌రెడ్డి, కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి, భాగ్యనగర్ సొసైటీ వైస్ ఛైర్మన్ బంగారు బాబులు రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పెద్దబావి సుదర్శన్‌రెడ్డి, బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, పార్టీ నాయకులు ఎర్ర జైహింద్, రాళ్ళగూడెం శ్రీనివాస్‌రెడ్డి, నవారు మల్లారెడ్డి, బాల్‌నింగని జంగయ్య, గట్టు బాలకృష్ణ, బోయపల్లి గోవర్ధనన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, సమద్ బిన్ సిద్దిఖీలతో పాటు పలువురు పాల్గొన్నారు.

మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో... మాజీ ప్రధాని దివంగత రాజీవ్‌గాంధీ జయంతిని బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు ఆధ్వర్యంలో వనస్థలిపురం రెడ్ వాటర్ ట్యాంక్ వద్ద ఉన్న రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్‌యుఐ ఉపాధ్యక్షుడు వినయ్‌పటేల్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గుర్రం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో... మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ జయంతిని పురస్కరించుకుని హయత్‌నగర్ డివిజన్ కేంద్రంతో పార్టీ డివిజన్ కమిటీ అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు రాజీవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైన్స్ అండ్ టెక్నాలజీని భారతదేశంలో విస్తరింపచేయడానికి రాజీవ్ గాంధీ విశేషంగా కృషిచేశారని కొనియాడారు. ఈ సందర్భంగా పేదలకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌యాదవ్, సుక్కవెంకటేష్, గోపినాయక్ పాల్గొన్నారు.

కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో... మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా తుర్కయాంజల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షురాలు కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టి.పి.సి.సి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ విచ్చేసి చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు. ఈ సందర్భంగా రోజువారి కూలీలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సబ్యులు కుతూబ్‌అల్లి, నాయకులు నారనిశేఖర్, మేతరి దర్శన్, గుడ్ల అర్జున్, ఎరుకలి రవి, సైదులు, బుర్రి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కర్మన్‌ఘాట్‌లో... మాజీ ప్రధానమంత్రి దివంగత రాజీవ్‌గాంధీ జయంతి సందర్భంగా కర్మన్‌ఘాట్‌లోని రాజీవ్‌గాంధీ విగ్రహానికి చంపాపేట డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీపాల్‌రెడ్డి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం స్థానికులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొగిలిపువ్వు నారాయణ, గడ్డం వెంకటేష్, దిలీప్‌రెడ్డి, కిరణ్, జంగయ్యగౌడ్, రాము యాదవ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సబ్రమణ్యంనగర్‌లో ముగ్గుల పోటీలు

ముగ్గులను తిలకిస్తున్న కార్పొరేటర్ శ్వేత

సైదాబాద్, ఆగస్టు 20 ప్రభాతవార్త: ఆజాది కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా ఐఎస్ సదన్ డివిజన్ సుబ్రమణ్యంనగర్ కాలనీ పార్కు వద్ద డిపిఓ రత్నమాల ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలకు ముఖ్య అతిథిగా కార్పొరేటర్ జంగం శ్వేతమధుకర్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం విజేతలకు కార్పొరేటర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దశరథలక్ష్మి, యాదయ్య, మాధవి, కాలనీవాసులు ప్రసాద్‌రావు, సాయిబాబ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట

తార్నాక, ఆగస్టు 20 ప్రభాతవార్త: నాచారం చౌరస్తా సమీపంలోనిపోచమ్మ దేవాలయ విగ్రహ ప్రతిష్ట వేద పండితుల మంత్రోచ్చరణలతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, హబ్సిగూడ మాజీ కార్పోరేటర్ బేతి స్వప్నరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వరరెడ్డి, భూపాల్‌రెడ్డి, ఎర్రం శ్రీనివాస్ రెడ్డి, పోగుల వెంకటరమణా రెడ్డి, వేదాంతం నరసింహమూర్తి, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో హనుమత్ ప్రత్యంగిర విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

ఎల్.బి.నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త : హనుమత్ ప్రత్యంగిర యజ్ఞస్థలిలో ప్రత్యంగిరా అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హనుమత్ ప్రత్యంగిర సేవా వాహిని వ్యవస్థాపకులు గుండెపుడి శివసుధీర్‌శర్మ ఆధ్వర్యంలో చైతన్యపురి డివిజన్ ఫణిగిరికాలనీలో హనుమత్ ప్రత్యంగిర యజ్ఞస్థలిలో శ్రీబాలగణపతి, బాలసుబ్రహ్మణ్యేశ్వరస్వామి, కాలభైరవ, శ్రీమృత్యుంజయేశ్వరస్వామి, శ్రీప్రసన్నాంజనేయస్వామి, శ్రీశనేశ్వర, రాహు, కేతు సహిత ప్రత్యంగిర ఆదిపరాశక్తి అమ్మవారి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం 3 రోజులుగా వేదబ్రాహ్మణుల మంత్రోచ్చారణమధ్య ఘనంగా నిర్వహించారు. శనివారం ఆవాహిత దేవత పూజ, మూలమంత్ర హోమాలు, యంత్రస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో బ్రహ్మశ్రీ మేలు సందీప్‌శర్మ, బ్రహ్మశ్రీ కాపులూరి రాఘవేంద్రశర్మ పాల్గొన్నారు.

చిన్నారులకు, వృద్ధులకు పండ్లు పంపిణీ

నేరెడ్‌మెట్ ఆగస్టు 20 ప్రభాతవార్త: వజ్రోత్సవాల్లో భాగంగా నేరెడ్‌మెట్ డివిజన్‌పరిధిలోని ఆర్.కె.పురం హెల్లన్ కిల్లర్, నైట్ షెల్టర్ హోమ్, యాప్రాల్‌లో చర్చిల్లో వృద్ధులకు, చిన్నారులకు కార్పొరేటర్ కొత్తపల్లి మీనాఉపేందర్‌రెడ్డి పండ్లు, స్వీట్లు, దుప్పట్లు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసి రాజు, సర్కిల్ ఉపాధ్యక్షులు కొత్తపల్లి ఉపేందర్ రెడ్డి, నేరెడ్‌మెట్ సీఐ నరసింహ్మ స్వామి, ఉమర్ ఖాన్, నాయకులు ఎస్సార్ ప్రసాద్, మహత్య, చెన్నారెడ్డి, శివ, మహేష్, రామేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా అభివృద్ధి : కవితశేఖర్‌గౌడ్

తుర్కయాంజల్, ఆగస్టు 20 ప్రభాతవార్త : 19వ వార్డు కౌన్సిలర్ నారని కవితశేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో సుభాష్‌నగర్ కాలనీలో చైర్ పర్సన్ మల్ రెడ్డి అనురాధ రాంరెడ్డి సహాయ సహకారాలతో 8లక్షల రూపాయల విలువైన అండర్ డ్రైనేజీ పనులకు కాలనీవాసులతో కలిసి శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ పార్టీలకతీతంగా ప్రణాళికాబద్ధంగా కౌన్సిలర్ల సూచనలమేరకు అన్ని వార్డుల అభివృద్ధి చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయబండి వెంకటేష్ చారి, పోలిశెట్టి జోజి, ఆర్ల రెడ్డి, ఆరోగ్యరెడ్డి, విజయ్‌కుమార్, శ్రీనివాస్, మర్యాదాస్, భారతమ్మ, కృష్ణ, మేజేస్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కొవిడ్ బాధితులకు శ్రీశ్రీ తత్వ నాక్ 19 ఔషధం

మలక్‌పేట, ఆగస్టు 20 ప్రభాతవార్త : కొద్దిపాటి కొవిడ్ 19 లక్షణాలున్న బాధితులకు ఔషధిగా వాడమని ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఐటిఆర్‌సి) అనుమతించడం జరిగిందని సంస్థ ఎబిసి ప్రతినిధులు దడువై రాధాకృష్ణ, వాణిబాల పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఐఆర్‌టిసి అన్ని పరీక్షలు నిర్వహించి ఆ ఫలితాలను డబుల్ బ్లైండ్ పద్ధతిలో శోధించి ఫలితాలు సంతృప్తికరంగా భావించి సంఘం ఈ ఔషది ఉపయోగానికి ఆమోద ముద్ర వేసింది. అనేక మూలికల మిశ్రమంతో శ్రీశ్రీ తత్వ వైద్య బృందం కొవిడ్ బాధితులకోసం నాక్ 19 మందును కనుగొన్నారని తెలిపారు. ఈ ఔషధం రోగ నిరోధక శక్తి పెంచడంతోపాటు జ్వరం, జలుబు, దగ్గులాంటి లక్షణాలున్న బాధితులు ఉపయోగించవచ్చని తెలిపారు. శ్రీశ్రీ తత్వ ఆయుర్వేద సంస్థ ఆధ్వర్యంలో ఆయుర్వేద కళాశాల, ఆసుపత్రి, పంచకర్మ కేంద్రం, ఉత్పత్తి కేంద్రాలు ఉన్నాయి పేర్కొన్నారు.

బడంగ్‌పేట్‌లో ముగ్గుల పోటీల విజేతలకు బహుమతుల ప్రదానం

ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులను అందజేస్తున్న మహిళా కార్పొరేటర్లు

సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌కు చెందిన మహిళా కార్పొరేటర్లు భీమిడి స్వప్న జంగారెడ్డి, బోయపల్లి దీపికా శేఖర్‌రెడ్డి, ముత్యాల లలితా కృష్ణ, లిక్కి మమతా కృష్ణారెడ్డి, సంరెడ్డి స్వప్న వెంకట్‌రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్జగంటి అర్జున్ సహకారంతో శనివారం వజ్రోత్సవాల్లో భాగంగా మున్సిపల్ మైదానంలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో గెలుపొందిన శివానీరెడ్డి, కృష్ణవేణి, నాగలక్ష్మి, మనీష, ప్రవళిక, ఉదయశ్రీ, భవానీ, స్వాతి, సౌమ్యలకు మహిళా కార్పొరేటర్లు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ టిఆర్ఎస్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి, అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, శ్యామల, సునీత తదితరులు పాల్గొన్నారు.

వజ్రోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు



ముగ్గులపోటీ విజేతకు నగదు పురస్కారం అందిస్తున్న కమిషనర్

హయత్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్తః భారత స్వాతంత్ర్య వజ్రోత్సవాలలో భాగంగా శనివారం పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి 23 వార్డు మైత్రికుటీర్‌లో మహిళలకు రంగోళి పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. మొదటి బహుమతి గెలుపొందిన బి.మాధవికి 3వేల రూపాయల నగదు బహుమతి, రెండో బహుమతి గెలుపొందిన నిర్మలకు 2 వేల రూపాయల నగదు, మూడవ బహుమతి పొందిన మంగకు వెయ్యి రూపాయల నగదు పురస్కారాన్ని కమిషనర్ రామాంజులరెడ్డి అందించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు సిద్ధంకి కృష్ణారెడ్డి, పాశంఅర్చన, కందాడఅనుపమ, మున్సిపల్ మేనేజరు కిరణ్, ఏఈ వీరాంజనేయులు, కాలనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మీర్‌పేట్ కార్పొరేషన్‌లో ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీ ప్రారంభోత్సవంలో ప్రసంగిస్తున్న మేయర్ దుర్గ దీప్‌లాల్

సరూర్‌నగర్, ఆగస్టు 20 ప్రభాతవార్త: స్వాతంత్ర్య వజ్రోత్సవాల్లో భాగంగా శనివారం మీర్‌పేట్ మున్సిపల్ కమీషనర్ చిట్టి నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో జిల్లెలగూడలోని చల్లాలింగారెడ్డి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళలకు ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన మేయర్ ముదావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్ మహిళా కార్పొరేటర్లు బైగళ్ళ బాలమణి, అక్కి మాధవి తదితరులతో కలిసి ముగ్గులు వేసి పోటీలను ప్రారంభించారు. కాగా ఈ పోటీల్లో మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన మహిళా ఉద్యోగులు, సిబ్బంది ఉత్సాహంగా ముగ్గులు వేశారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, టిఆర్ఎస్, బిజెపి ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్‌రెడ్డి, కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు గజ్జెల కార్పొరేటర్, పస్నూరి బిక్షపతిచారి, జిల్లెల అరుణ ప్రభాకర్‌రెడ్డి, కీసర హరినాథ్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు రజాక్, ఆర్ఓ అంజన్‌రెడ్డి, ఉపాధాయయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. కాగా ముగ్గుల పోటీల విజేతలైన వారికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేతలు మీదుగా బహుమతుల ప్రదానం చేస్తామని కమీషనర్ నాగేశ్వర్‌రావు తె